TIGHT BINDING BOOK

# brown book

UNIVERSAL
LIBRARY
OU_206249
UNIVERSAL
LIBRARY

OSMANIA UNIVERSITY LIBRARY

Call No

Accession No

Author


Title

This book should be returned on or before the date last marked below.

# డాక్టర్ పట్టాభి


రచయిత:—

మల్లాది


స్టాకిస్టు:

కొండపల్లి వీరవెంకయ్యా అండ్ సన్సు

బుక్సెల్లర్సు అండ్ పబ్లిషర్సు

రాజమండ్రి.

# డాక్టర్ పట్టాభి.

## (జీవితచరిత్ర)

రచయిత:

మల్లాది లక్ష్మీనరసింహశాస్త్రి

ప్రకటనకర్త:

**పసుపులేటి బాపిరాజు,**

శ్రీసత్యనారాయణపబ్లిషింగ్ హౌస్,

రాజమండ్రి.

1946.

రైటు]

[వెల **0—8—0**

ప్రతులు: **1000**

ది. 15—4—1946.

శ్రీ శారదాముద్రణాలయము,
భట్నవిల్లి, అమలాపురం తాలూకా,
తూర్పుగోదావరిజిల్లా.
ము. జ. 81.

# తొలి పలుకు

ఆంధ్రమహాశయులారా!

నేడు భారతదేశమం దేదిశకు తల ద్రిప్పినను రాజకీయ వాతావరణము సర్వతోముఖముగ విస్తరిల్లి భారతప్రజానీకమును నిరంతర మాశ్చర్యమగ్నమానసులఁ జేయుచు నీవిశాల భారతసామ్రాజ్యమహావృక్షము నుఱ్ఱూత లూగించుచున్నది. తరువరంబు తనశాఖాహస్తంబులను నల్వంకలకు సాచి యందు నిరూపింపదగు నంగుళీయంబు లను నుపశాఖలచే నొకవంక సంపూర్ణస్వరాజ్యవాంఛాలతను, వేరొక వంక ప్రత్యేకాంధ్రరాష్ట్రనిర్మాణకాంక్షావేశలతను, మఱొకవంక హిందూ ముస్లిమ్‌సమ్మేళావశ్యకతాలతను, ఇంకొక వంక జాతీయమహాసౌధమునకు గీటురాయి యనందగు నిర్మాణకార్యక్రమకలాపలతను దనవైపునకు ద్రిప్పుకొనఁజూచుచు నేవంకకును బోలేక గిర గిర దిరుగుచున్నది.

నల్వదికోట్ల భారతీయులలో నేకొందఱో దక్క తక్కిన వారంద రాశాఖోపశాఖలఁ బట్టుకొని యనుసరించుచు నల్లాడుచున్నారు. అందు లెక్కించి, చూచిన నాంధ్రులు రెండు కోట్లకు పైబడి కన్పట్టుచున్నారు. అచ్చటకూడ నొకరి నొకరు కలిసికొనజాలక గన్నీటిసైగలతో ఆకలిమంటలతో కొందరును అధికలాభాలతో, అత్యాశాపూరితహృదయాలతో గొంద

యును, కల్పలతాసదృశం బగు సమ్మహాభూజమును రెండింటి క్రింద దెగనరికినగాని ముక్తి లేదను నల్లకల్లోలమున గొందరును జాతీయసమరాంగణమహాప్రాసాదమునుండి యనంతసుఖంబు నందుచు నానందసాంద్రవీచికల దేలుచు తాత్కాలికసుఖభోగలాలసులై వెలికి రానిష్టపడని తోడిసోదరుల సేవలకు బలవంతముగ లాగయత్నించుచు గొందరును, ప్రభుత్వనిర్బంధమున స్వారాజ్యతారకమంత్రజపపునశ్చరణదీక్షాతత్పరత నున్న తోడిసోదరుల విముక్తికై యష్టకష్టముల బడుచు కొందఱును పలుబాములకు గురియగుచున్నారని యాంధ్రులెఱుంగని విషయము కాదు.

ఏది యెట్లున్నను కపటప్రజాస్వామికప్రభుత్వనాటకమునందు ప్రధాన, అప్రధానపాత్రలను స్వార్థపరత్వమున యథోచితముగ నిర్వహించు దురభిమానపూరితహృదయులైన భారతీయులే కొందఱు పదవీవ్యామోహతత్పరతను, పాశ్చాత్యనాగరికతావేశనిబద్ధితమైన బుద్ధిలేశమునను, ఆ బూటకపునాటకమున తాటోటకములు పల్కుచు, ప్రహసనపు టేకాంకనాటికల మధ్యమధ్య నాడుచు మానవప్రపంచకమునకే మానహాని గల్గించుచున్నారు. ధర్మ మధర్మముగను, సత్యమసత్యముగను నిరూపింపజాలు వికృతమనీషాధురంధరులు స్వార్థపరత్వమున జగన్నాటకసూత్రధారు డొక డున్నాడని నిరూపణ జేయ నసమర్థులై త్రొక్కిసలాడుచున్నారు. వీరి తోరత్రొక్కిడిచే సత్యమార్గాన్వేషణమున మానప్రాణముల నైన వెచ్చించు సాహసముగల ధీశాలురు పలువెతల బొందుచున్నారు.

అట్టివారిలో నీవిశాలాంధ్రమున వేల్పుటెట్టికైన నెదు
రీదజాలు గంభీరహృదయులు, సర్వసంగపరిత్యాగులైన దరిద్ర
నారాయణులు, త్యాగధనులు, పవిత్రశీలురు, ఉదారహృద
యులు మాతృదాస్యవిమోచనాభారధురంధరులు పలువురు
గలరు. వారిలో నొకడు బృహస్పతితో డీకొని వాక్కలహము
మహాశాంతముగ జరుపగల విద్యాశిరోమణియు, మఱొకడు
సప్తసముద్రముల నవలీలదాటగలప్రజ్ఞాచతురుడు, రాష్ట్రపతు
లన్నైన త్రాష్ట్రములుగ నెంచి ఈసడింపగల మేధావియు,
ప్రపంచమందలి జీవకోటినంతను తనరసనామృతముచే నొక్క
తాటికకు ఉపన్యాసవాగ్ఝరీవేగమున నాకర్షింపగల మహా
వక్తయు నిట్టే తెలుగుసోదరులు ఆంధ్రాకాశమున మిణుకు
మిణుకుమను నాశాజ్యోతుల నింపి యాంధ్రమాతను బంగారు
పల్లకిపై నెక్కించి ఇటు రాయలసీమను అటు చాళుక్యసీమను
నర్ధనిమేషమున సంగాంగిభావమును పెంపొందించి యాం
ధ్రౌన్నత్యమును

"బ్రతికి చెడినట్టి ప్రాగ్గౌరవప్రపత్తు
లూరకే పోవు తల్లి! యెవ్వారికైన"

అను చాటూక్తి చలోక్తులతో తెనుంగుసీమను నింప
గలట్టి రాజకీయవిజ్ఞానులును విద్యావైశద్యమున ప్రాచ్యప్రతీచీ
ఖండముల పేరెన్నికగన్న యాంధ్రమాత బిడ్డలలో నందందు
సృష్టికర్తనుగూడ నార్థికజీవితమున తలదన్నిన పవిత్రమూర్తు

లును నున్నారు, అందుచే నట్టి మహనీయుల జీవితచరిత్రము లను మాతృభాషలో వెలువరించు దలంపున సింహావలోకన మొనర్పగనే యెటనుండియో మాదృష్టిపథమున నొక తెనుగు నాయకుడు కారాగారవాతాయనమునకు పునాదిరాయి యన దగినట్లు కాలముం గడపిన దేశసేవాధురంధరుడు సాక్షాత్క రించినాడు. అతడే కృష్ణామండలమున నేడు దిగంతవిశ్రాంతి నొందిన పట్టాభి. ఇట్టివారిజీవితచరిత్రము నాంధ్రబాలురు కీర్తి పండితులు, ఉపన్యాసకులు, వారు వీరననేల జగమంతయు చేతబట్టి తలలూచి యమందానందసంతోషభారమును పొందు దురను నుదారభావముతో నింతదనుక వెల్లడించిన తెనుగు నాయకుల చరిత్రములకంటె నుత్తమపథమున కేవలము రాజ కీయవేత్తలైనవారి చరిత్రములను వ్రాయించి ప్రచురింప సమ కట్టి దీని నాఱవజాతిరత్నముగ బ్రచురించితిమి. ఆంధ్రసోదరు లింకను నెంగిలిభాషలను విడనాడి సత్వరాంధ్రరాష్ట్రనిర్మాణ యత్నమును సిద్ధింపజేయు ఘంటాపథమును నిర్మించుకొం దురుగాక.

ఇట్లు,

రచయిత.

# ఉపక్రమణిక.

'నుతలపూరితంబు లగు
నూతులు నూటికంటె సూనృత
వ్రత! యొక బావి మేలు; మఱి
బావులు నూరిటికంటె నొక్క స
త్క్రతు వది మేలు; తత్క్రతుశ
తంబునకంటె సుతుండు మేలు; త
త్సుతశతకంబు కంటె నొక
సూనృతవాక్యము మేలు; చూడఁగన్'

ఈయమృతోపమానమైన పసిగుచ్ఛ మీనాటికించు మించుగా తొమ్మిదివందలయేండ్ల క్రిందట నొక సరస్వతీ పుత్త్రుఁడు తనయనుభవమనెడు బంగారుశిలాఫలకమున చిత్రించి భరతఖండమందలి భాగ్యసీమలలో నొక్కటియగు తెనుగు సీమ నెన్నుదుట నల్వంకలకు గానవచ్చుపగిది భారతకథావీథి లోని తొలిప్రాంగణమున వ్రేలాడగట్టి తనపాండితీగరిమ యను మెఱుంగురవ్వ దిద్ది యేనాటికిని మాలిన్యము నొందకుండ, తన యశశ్చంద్రికయను తెఱ నొకమాదిరిగ గప్పి క్రిందికి జారకుండ తనసాహితీపొంకమును బోటువెట్టి, యన్యు లెవ్వ రపహరింపకుండ దన కవితాపుత్త్రికను కాపువెట్టి, యంతతో విరమింపలేక తత్ప్రాంతప్రదేశములందును, పరిసరములందునుతన

సహచరుల నిర్వారను పహరా నిలిపి మణ్యోక్య మా రాచిత్రి మును బూజు దులిపి, సుస్థిరత నిశ్చయించి భావి కాలమునకూడ నెట్టియవరోధము గలుగకుండ తత్పార్శ్వమున శిలాశాసనము లను భటులనునిల్పి యమృతధారాపరిశస్తంబగు తనహస్తంబు నెత్తి తేనె చినుకుల చిలికి గగనవీధి కెగసినాడు. నేటికిని యీ ఫలకము తెనుగుసీమనల్దిక్కులకు గన్పట్టుచు నాంధ్రపుత్రులను హర్షసాగరవీచికల ముంచుచునే యున్నది.

కాని యీ మహనీయుని యాశీర్వాదపరిభావమో, ఆంధ్రమాత చేసిన పూజాఫలమో, ఆంధ్రుల ప్రాచీనపు ప్రౌ న్నత్యముం దెలుపు జయపతాకచిహ్నమో, చెప్పలేముగాని యాంధ్రక్షేత్రమున ప్రతికాలమందును, పుణ్యాధనులు, పవిత్ర జీవనులు, త్యాగమూర్తులు, ఉదారస్వభావులు, ధన్యచరిత్రులు పరమపతివ్రతాలలామలు, వీరాగ్రేసరులు, భక్తశిఖామణులు, మహావిద్వాంసులు, నూతనమతకర్తలు, నవీనశకకారులు, నవ నవోన్మేషప్రతిభావంతులు, కర్మయోగులు, త్యాగధనులు, పుట్టి తమ జీవితములను ఆంధ్రభాషాసేవకో, ఆంధ్రదేశసేవకో ధారపోయుచునే యున్నారు.

అందు గొందరు కేవలజగజ్జేగీయమానయశోవిశాలురై సారస్వతక్షేత్రమున నవీనబీజములను నాటి వాటిని తనరసనా మృతముచే బ్రోదిచేసి పోషించి కీర్తివల్లికల దశదిశలకు బ్రాకించి భక్తిముక్తామణుల బండించి యాంధ్రసోదరుల కందిచ్చువారు గలరు.

మఱికొందరు కేవల వీరాగ్రగణ్యులై తమ భీమబల ప్రతాపమును విదేశీయులకు కూడ చవిఁ జూపించి ఖండఖండాంతరముల సువర్ణహారతుల నందుకొనిన వా రున్నారు. వేఱు కొందరు తమ జీవితములను, ప్రాణములను దేశమాతకే యర్పించి దేశసేవానిమగ్నులై తోడి యాంధ్రుల మన్ననల నొందినవా రున్నారు. వారి నందఱను బేర్కొని వారి కార్యకలాపముల నిట వ్రాయుట ప్రస్తుతాంశకథనమునకు విరుద్ధమేమో?

నేటి తెనుగుసీమలో విశ్వజగత్తునకు విజ్ఞానఫలదం బని వేదకల్పకము బుట్టిన యాలవాలమని, సంకల్పమాత్రంబుననే సృష్టికిఁ బ్రతిసృష్టి సలిపిన యార్ష సంతతుల, ప్రాచీనప్రతిభను నిలబెట్టగల శక్తివంతు లున్నా రని, సత్యమును, అహింసను, రక్షింప దీక్షవహించిన తమపూర్వీకుల ప్రకృతిధర్మలత క్షమిక్కుంప లేదని, తెనుగుతల్లి కాండీరవీరులను గన్న వీరమాత యని, శంకరుఁడు, రామానుజుఁడు, మధ్వాచార్యుఁడు మొదలగు మతకర్తల యాశయములు కుఱంగి, కృశించి జీర్ణములు కాలేదని ఋజువు చేయగల మేధావంతులు,సదాచారసంపన్నులు, త్యాగధనులు, పలువురున్నారు. వారిలో రాజకీయప్రాంగణమున తెనుగుపతాకమును కేల గీలించి నిలిచి యాంధ్రమాతకును, భరతమాతకును జయజయధ్వానంబుల సలుపు ధీరులు కొందఱున్నారు తెనుగుగడ్డసజీవమె యునది తెను...

ఊషరక్షేత్రము కాదు. తెనుగుబిడ్డ తేజస్సంపన్నుడే గాని దీనుడు కాడు. తెనుగురక్తము మీనాడు అహింసాపథమున బడి జీరలు వారినది. ఆంధ్రమాత తన యనుంగుబిడ్డలు కూర్చిన తూగుటుయ్యాలలో నూగులాడి వాడవాడలనూరేగి గౌతమీ కృష్ణవేణీతుంగభద్రాదిపావనోదకముల స్నానమాడి యాంధ్ర విష్ణువర్ధనుని జేజేలందుకొనుచు నుత్సాహవతియై నిజాలయంబున జేరి తన గారాబుబిడ్డల కాంధ్రసుధను పంచిపెట్టి ఆంధ్ర విశ్వతల్పంబున సరియైన సరిహద్దుల గట్టుకొని తన ముద్దుబిడ్డలతో మురిపెంపులాడుచు నాంధ్రరమాలలామ సువర్ణహారతుల నందు రోజు రానున్నదని యఖిలావని కలంగింప నల్వంకలకు దన పుత్రరత్నముల నన్యాయదేశంబున పయనమంపినట్లు నమ్మదగిన వార్తాస్రవంతులు జన్మించినవని చాటు దేవమాతలో యన నాంధ్రలోకమున సర్వతోముఖముగ సంస్తవనీయులైన యాంధ్రపుత్రు లున్నారు. అందొక్కని జీవితము నే మన మిపుడు పఠింపనున్నాము. అతడు భోగరాజు కాకపోయినను భోగరాజు ఆంధ్రమకుటముతో పట్టాభిషిక్తుడు కాలేదుగాని యతడు పట్టాభి.

## ౧

## జననము.

'ద్యుమణి పద్మాకరము వికచముగఁ జేయు
కుముదహర్షంబు గావించు నమృతసూతి

అర్థితుఁడు గాక జల మిచ్చు నంబుధరుఁడు
సజ్జనులు గారె పరహితాచరణమతులు'

పట్టాభిసీతారామయ్య 1880 ప్రాంతమున నాటికి కృష్ణామండలమునగను నేఁడు పశ్చిమగోదావరీమండలముగను వ్యవహరింపబడు ఏలూరు తాలూకాలోని యొక పల్లెటిగ్రామ మగు 'గుండుగొలను' లో జన్మించెను. ఇంటిపేరు భోగరాజు వారు ఆంధ్రనియోగిబ్రాహ్మణులు పూర్వీకులు గ్రామసేవా తత్పరత గ్రామకరణములుగ నుండువారు. వీరి జనకులా గ్రామమునకు కరణము. సామాన్యగృహస్థు. ధనవంతుడు గాడు. ఆనాడు గ్రామకరణమన్న నేటివలె నొక చిన్న వుద్యోగిగ నెంచువారు కారు. అప్పటికరణాలకు గ్రామలెక్కలు రాయడంమాత్రమే కాదు. వారిలో కొన్నిచోట్ల మహోద్దండులుండు వారు. ఆపలుకుబడి, ఆపరిపాలనాదక్షత, ఆవితరణము, ఔదార్యము, ధర్మనిర్వాహణము నేటి కరణాలలో పూజ్యము.

ఆకాలములో నొక్కొక్క గ్రామకరణము ధనవంతుడు కాకపోయినా గొప్పగా నియోగివిద్వాంసుడైనా గ్రామంలో వచ్చే తగవులను పరిష్కరించడంలోను గ్రామంలోకి వచ్చిన అన్ని రకాల అతిథిఅభ్యాగతుల పోషించడంలోను, పండితులుగాని కవులుగాని యెవరైనా సంచారంవస్తే గ్రామంలోవుండే పెద్దల నందర్నీ పోగుచేసి తృణమో, కణమో ముట్టజెప్పి పంపడం లోను ఒక కేవటి ఆగ్రిమానిక [illegible]

పాలకులునై సమస్తకార్యభారాన్ని స్వీకొనడంలోను కరణానిదే ఆధిపత్యం. చాలామంది గ్రామకరణాలు కృతిస్వీకరణం చేసినట్లు తెలియవస్తోంది. పట్టాభితండ్రి ఆగ్రామకరణంహోదాలోనే వుండి గ్రామంలో అందరిచేతా మంచివాడని, శాంతమూర్తని, దాతయనికూడా పేరు తెచ్చుకొన్నారు. ఇప్పటికీ వారిదాయాదులు కొందరాగ్రామంలో వున్నారు. వారున్న దాతలుగానే పరిగణింపబడుతున్నారు. పట్టాభి అట్టి పేదకుటుంబంలోనే జన్మించారు. అయితే యతని భావికాలపు ఔన్నత్యం పసితనంలోనే బాటలు వేసుకోనడం మొదలెట్టింది. అదేమి చమత్కారమో కాని మున్ముందుగా మహాపురుషు లనిపించుకోదగ్గవాళ్లు బహు పేదకుటుంబాలలోనే చాలామంది జన్మించటం మనం ఎరుగుదుము. పట్టాభిని కూడా ఆజాతాలోనే వ్రాద్దాము.

## ౨

### విద్యాభ్యాసము ప్రారంభము.

'వరకృప భృత్యులయందు నిజ
సర్గమునం దనుకూలవృత్తి కాం
పురుషులయందు శౌర్యమును
బుద్ధులయం దనురక్తి దాల్మి స
ద్గురువులయందు గౌరవము
గోగణములందు నయంబు రాజు లం

దరిజనులందు శౌర్యము మృ
గాక్షులయందు ప్రగల్భభావ మీ
వసుధ గళావ్రణీణులగు
వారలయందు వసించు లోకముల్

పట్టాభికి 5 వ యేడు రాగానే తండ్రి పాఠశాల కంపడం మొదలెట్టాడు. చురుకైనవాడు, మేధావంతుడు అవడం చేత రెండేండ్లలోనే గ్రామవిద్యాలయంలో నతనికి చదువు పూర్తయింది. పైచదువు చెప్పించాలి. అక్కడికి దగ్గరగా వున్న యేలూరు పంపిస్తే పసిపిల్లవాడు ఒక్కడూ వుండగలడా? అక్కడ వున్న మా మేనమామగారి? పోనీ తనుకూడా కుటుంబంతో అక్కడే మకాం పెడదామా? గతిచూస్తే ఏమీ లేదు. అందుచేత కుమారుని చదువుమీద వున్న శ్రద్ధను అతనిలో నిగూఢమై యుండే చురుకుదనాన్ని, వాక్చాతుర్యాన్ని ఆయన చూచి సాహసించి యేలూరు హైస్కూల్లో ప్రవేశపెట్టాడు.

పట్టాభి మంచిమార్కులతో పాసైనాడు. అందుకని అక్కర లేదు. తనదనుకొనేమి లేనేలేదు? అంతే. చాలా పేదవారి అతనికి రెండే బట్టలు, రెండే చొక్కాలు, రెండే ఖండువాలు ఉండేవి. ఒకటి తొడుక్కొని సమయంలో ఒకటి ఆరేసుకొని ఒకటి కట్టుకొని బళ్ళోకి పోయ్యేవాడు. ఇప్పటికొందరి విద్యార్థుల్లాగ తమవారుపంపే డబ్బు అల్లరి చిల్లరిగా ఖర్చు

పెట్టేసి ధూమ్రదండాలు, కారాకిళ్ళీలు అలవాటు చేసుకొని పరీక్షల్లో దండయాత్రలు కొట్టే రకంగాదు. ఏటేటా పరీక్షల్లో ప్రతిక్లాసులోనూ ఫస్టుమార్కు తెచ్చుకుంటూ విద్యాధికారుల వల్ల యితరులవల్లా డబ్బును, పుస్తకాలనూ బహుమతులు పొందుతూ తనకు వచ్చిన డబ్బును కూడ బెట్టుకుంటూ 1894లో మెట్రిక్యులేషన్ పరీక్షలో కృతార్థుడైనాడు.

అత డాగర్భశ్రీమంతుడు కాకపోయినా బాల్యమునుండీ తెలివితేటలవల్ల స్వయంపరిశ్రమవలన శ్రద్ధవలన అభివృద్ధిలోనికి వచ్చినాడు. ఇప్పుడు కాలేజీలో చదవాలి. తాను కూడబెట్టుకొన్న డబ్బుతోనూ తండ్రిపంపే స్వల్పధనంతోను ధైర్యాన్నూ ఊతగాచేసుకొని బందరునోబుల్ కాలేజీలో ప్రవేశించాడు. ఆసమయంలో నోబుల్ కాలేజీలో బ్రహ్మమతాచార్యుడు, పరోపకారపారీణుడూ, మహావక్త అయిన బ్రహ్మర్షి సర్. ఆర్. వెంకటరత్నంనాయుడుగారు ప్రధానాచార్యుడు. పట్టాభిలో ప్రతిఫలిస్తూన్న వినయవివేకసంపదను, భావిప్రతిభను ఆయన గురుతించి యభిమానం చూపడం మొదలుపెట్టా డితడిమీద, సదయహృదయుడు, విద్యార్థులను పితృవాత్సల్యంతో లాలించేవాడు అయిన నాయుడుగారిచే పట్టాభి ఆకర్షింపబడి ఆయనకభిమానపాత్రుడైనాడు. నాయుడుగారు విద్యకీ విజ్ఞానానికీ వినయమునకూ ఇచ్చేటంతవిలువను విత్తమున కిచ్చేప్రకృతి కలవాడు కాడనే విషయం తెలుగులో కానిక తేటతెల్లమే. ఆయన

గురుత్వము పట్టాభికి చక్కని విజ్ఞానసంపత్తిని, సమయజ్ఞతను, సరసవాచాలత్వాన్ని ఉదారమతాభిప్రాయాలను సమకూర్చింది. అవి కారణంగా పట్టాభి నోబుల్ కాలేజీలో వేతనం చెల్లింపనక్కర లేకపోయింది. అచట విద్యార్థిబృందాలలో జరిగే డిబేటింగులలో తనయసామాన్యమైన బుద్ధికుశలతను, వాక్ప్రౌఢిమను చూపి ప్రతిభావంతుడనే పేరుపొంది 1895 లో యఫ్. ఏ. పరీక్షలో మొదటివాడుగా నెగ్గాడు! అట్టివానికి ఏదీ కొఱత రాదుగదా? పట్టాభిప్రజ్ఞకు కాలేజిలో నాయుడుగారి యింటి వద్ద జననీజనకులు మహదానందం పొందట మట్లావుంచి నోబుల్ కాలేజ్ స్థాపకులు అతనివల్ల తమకాలేజీకి పేరువచ్చినందుకు ఎంతో కులికినారు. అయితే ఆ కాలేజీలో ఉండగానే అనుచితంగా అసంకల్పంగా అప్రియత్నంగా ఆ మేధావికి శింగరాజు సుబ్బారావు పంతులుగారి విద్యార్థి వేతనం లభించింది. దానితో ముందుచదువు బాగా సాగడానికి అవకాశమేర్పడింది.

అందుచే పట్టాభి యీ వేతనంతో చెన్నపురి కేగి యచటి క్రైస్తవకళాశాలలో బి. యే. తరగతిలో ప్రవేశించి చదువు ఆరంభించినాడు. అక్కడకూడా విద్యార్థిమండలంలో నేమి అధ్యాపకవర్గంలోనేమి కొలదికాలంలో పట్టాభి మంచిపేరు సంపాదించాడు. ఈనాడు ప్రభుత్వోద్యోగాలలోను దేశంలోను ప్రతిభావంతులని పేరొంది ఉన్నతోద్యోగులైయున్న చాలా

మంది పెద్దలతని కచ్చాట సహాధ్యాయులుగా వుండేవారు మద్రాసులో పట్టాభి యేవిధమైన సభలు జరిగిన హాజరౌతూ అవకాశం దొరకితే తానుకూడా మాట్లాడుతూ వక్త అని పించుకున్నాడు. ఎప్పుడూ స్కూలుపుస్తకాలే ముందేసుకొని తునికిపాట్లుపడే నేటివిద్యార్థులలో కొందరివలెగాక నిరంతరము దేశీయార్థికాభివృద్ధికి విజ్ఞానగోహదానికి ఉపకరించే శాస్త్రగ్రంథాలు రాజకీయగ్రంథాలు, పారిశ్రామికాది వివిధవిషయకగ్రంథాలనూ చదువుతూ వుండేవాడు. అందువల్లనే ఏవిషయంమీదనైనా ఘంటలకొద్దీ మాటలాడగల ప్రజ్ఞాబాహుళ్యం అలవడింది. అతనిచూపు యెప్పుడూ ముందుకే వుండేది. కాలేజీవిద్య పూర్తి కావడంతోనే నైన యేం చదువుదామా అనే ఆలోచన చేసేవాడు. ఏవిధంగా దేశసేవ మనం చెయ్యగలము! మన తెలివితేటలు, చదివిన చదువు స్వరాజ్యానికి-కదేశానికే ఉపయోగపడాలి. అనే ఊహా అతనిబుర్రలో నిరంతరం అనేకవిధాలుగా తిరుగుతూ వుండేది. భవిష్యత్తు యిలా వుంటుందని యెవరుచెప్పగలరు.

## 3

## వివాహము

"ఇంచుక ముద్దు లేనగవు
లింపగు సవ్యవిలాససూక్తు ల
భ్యంచితలోలదృష్టియు న
వారుణపల్లవమండలంబు ని

ర్కించు సలీలయానములు
మేలుగ యౌవనలక్ష్మితోడ న
ర్తించు మృగాక్షిచందము ల
తిప్రమదంబు ఘటింపజాలదే,

తూర్పుగోదావరీమండలానికి మకుటాయమానంబైన కాకినాడలో ఏకాలంలోనూ న్యాయవాదవృత్తిలో అందె వేసిన చేతులుంటున్నాయి. గంజాం వెంకటరత్నం పంతులు గారు అనే న్యాయవాదప్రముఖుడు కాకినాడలో ప్రఖ్యాతి నొందిన ప్రజానాయకుడు శక్తివంతుడైన న్యాయవాది. రైతులవిషయంలో అనేకవిధాలుగా పాటుపడే పరోపకారి. అనేకప్రజాహితకార్యాలలో ఉత్సాహాన్ని, అభిలాషను చూపి పనిచేసే ధార్మికుడు. న్యాయంగా ఆర్జన చేసేవాడు. చాలినంత ధన ముంది. ఇంకా ఆర్జన చేస్తున్నాడు. ఆయనకు పెండ్లి యీడుకొచ్చిన కుమారీమణి ఉంది. పంతులుగారి కామె యేకైకపుత్రిక. పుత్రసంతానం లేదు. ఆకారణంచేత వరాన్వేషణార్థం దేశమంతా గాలించాడు. లభ్యంకాలేదు.

కుమార్తెకు పెళ్ళి చేసితీరాలి. తగిన వరుడెక్కడా లభింపలేదు. ఆయనలోటు ఎంతమాత్రము లేదు. వరుడున్నాడని తెలిసిన చోటికల్లా వెళ్ళాడు. ఆయన మనోనిశ్చయమేమిటంటే వరుడు విద్యావంతుడై యుండాలి, కురూపి కాకుండా

వుంటే చాలు. ధనవంతుడు కాకపోయినాసరే. ఈకాలంలో ఆడపిల్లలకు పెళ్ళిళ్ళు చేయవలసిన తండ్రులుపడే కష్టాలు అతితం. పంతులుగారు తిరిగిన చోట్లలో ఏదో వంకర గోచరిస్తూనే వుండేది. తగినంత భూవసతివుంటే సాంప్రదాయం సుంచిదిగా కనబడకపోవడం. ఈరెండూ వుంటే గోత్ర మొక్కటవడం, అదిబాగావుంటే వరుడు నిశాసిదారు కావడం, విద్యాదిసుగుణాలతో వెలసివుంటే యంగ వైకల్యం, ఇవన్నివున్నచోట కడితే అర లకారంవరకూ కట్నం అడిగేవారు కావడం ఈపరిస్థితులన్నీ జూచి విసిగిపోతున్నారు.

ఇక జిల్లా వ్యవహారం కాదని తెలుగు దేశంలో వున్న కళాశాలలమీద దృష్టినిగుడించి అన్నీ కలియజూచారు. లాభం లేకపోయింది. మద్రాసుప్రయాణం గట్టి, అధికారులతో మాటలాడి తెలుగువిద్యార్థుల లిస్టుతీసుకొన్నారు. అన్నికాలేజీలు అయిపోయినాయి. క్రైస్తవకళాశాల ఒక్కటే మిగిలివుంది. అక్కడకు వచ్చి సమాచారం వాకబు చేశారు. ఆకాలేజీలో వుండే తెలుగువిద్యార్థులలో రూపంలోను, చురుకుతనంలోను సద్వర్తనలోను, విద్యాప్రతిభలోను, దిట్టమైన పట్టాభికి యిచటి పిన్నిపాలుసలహామీద పిల్లనియ్యడానికి నిశ్చయించి ఆవార్తను వరుని తలిదండ్రులకు తెలిపినారు. పంతులుగారు సదసద్వివేకము, వ్యవహారదక్షత కలవారు కావడంచేత ధనవంతునికి తలయొగ్గక విత్తహీనుడైనా 'విద్యావినయసంపన్న' అని శాస్త్రంకాబట్టి ఇతడే తనకుమార్తెకు తగినవాడని నిర్ణయించు

కున్నారు. ఈసంబంధాన్ని నిశ్చయించినందుకు బంధులోక మంతా ఆయన తెలివికి, ఎన్నికకూ ఆనందించింది. వధువు మాట చెప్పాలా?

వివాహం చాలా వైభవంగా జరిగింది. వెంకటరత్నంగారు పిఠాపురం మహారాజావారి వైద్యుడు కావడంచేత రాజావారి యేనుగును తెప్పించి యంబారీమీద వధూవరుల నెక్కించి కాకినాడ వీధులలో ఊరేగింపు ఉత్సవం జరిపించారు. ఆనాటి నుంచి యతనిన్ని గృహలక్ష్మితో బాటు భాగ్యలక్ష్మి కూడా వరించింది. రోజులు తిరగబడ్డాయి. ఎట్టాగ బీదవాడైతేనేమి అదృష్ట వంతు డయ్యారు. పంతులుగారు నిష్టమువచ్చిన యే ఉన్నతవిద్యకైనా నేను డబ్బిస్తాను. అనడమువలనంచేత ఎ. ఏ. పరీక్షలో కృతార్థులు కావడంతోనే అక్కడే యం. బి.బి. యస్ పరీక్షకు చదవ నారంభించారు.

బుద్ధిమంతులకు సాఫల్యంకాని దేదీ వుండదని ఘంటా పథంగా చెప్పవచ్చునుగదా! ఇలాంటప్పుడు పిలాకాయి లోకాయి పరీక్ష ఓ లెక్కా? 1901 లో ఉన్నతవైద్యవిద్యాపట్టభద్రు లయ్యారు. మేధావంతునిబుద్ధి యేవిషయంలోనైనా ప్రత్యేక ప్రాభవాన్ని చూపుతోనే వుంటుంది. ఆరోజుల్లో ఉన్నతవైద్యవిద్యాపట్టభద్రులలో పట్టాభి యతితమైన శక్తివంతుడని కొలదికాలంలోనే పేరుసంపాదించారు. వైద్యవృత్తికిముఖ్యంగ

వుండవలసినది రోగనిదానం. రోగనిర్ణయం చెయ్యలేనివాడి దగ్గిర యెన్నిమందులున్నా పరికరాలున్నా ఏమిప్రయోజనం లేదు. ఆవిషయంలోను, ఔషధనిర్ణయంలోను ఉద్దండుడని పేరుపడ్డాడు.

## ౪

### వృత్తి—ప్రజాసేవ.

'అతనికి వార్థికుల్య యగు
నగ్నిజలం బగు మేరుశైల మం
చితశిలలీల నుండు మద
సింహము జింకయౌనంగుం దాల్చుం గో
పితఫణిపూలదండ యగు
భీష్మవిషంబు సుధారసం బగుఁ
క్షితి జనసమ్మతం మగు సు
లీల మ దేవ్వానియందు శోభిలుఁ'

మన దేశంలో 20 శతాబ్దంలో వైద్యవృత్తిలో నుండేవా రెక్కడ చూచినా తండోపతండాలుగా కనుపిస్తారు. అయితే వీరందరికి యీవృత్తివల్ల పొట్టగడుస్తోందని చెప్పలేము కేవలం వైద్యం చెయ్యడంలో ప్రజ్ఞగలవానికే రాబడి వస్తోందని చెప్పలేము. ఒకవైద్యుడికి వచ్చిన మందుల బంగీలు

అన్నీ తిరిగి స్వస్థలమే చేరుకుంటాయిట. మరో వైద్యుడు గచ్చా కుబుచ్చాకు మందులిస్తే లక్షలు గడిస్తాట్ట. ఈవృత్తికి పెట్టుబడి పెట్టి వృత్తే మానుకున్నవారూ వున్నారట. ఈవృత్తిలో కొందఱికి నాచేతిమాత్రా నైకుంఠయాత్రా అనేపాట వారి బోర్డు మీాదో మొహంమీాదో వ్రాసే ఉంటుందట. కొందరు సంచిలో గల్లుమంటే ఇంట్లో గొల్లుమనిపిస్తారట. అందుకనే వైద్యునికి చేతి చలవ ఉండాలంటారు. వైద్యుల్లో కొందరు రోగికి పెట్టుబడికూడా పెడతారు. కొందరు రోగినిచూడ్డానికి నడిచేవస్తారు. మఱికొందరు రోగిని చూడ్డానికిరిక్షాలోవస్తారు. మఱికొందరు డాబుగా జట్కా పిలవండి అంటారు. ఇదివరకే గడించినవాళ్లైతే ఇద్దరుకాంపౌండర్లతోను కారుమీాద వస్తారు.

మనపట్టాభిగారిలాంటి ఆడంబరాలు లేవు. అపవాదులు లేవు. ఆదినుంచి రోగనిదానం బాగా తెలిసినవాడనీ, ఫీజు కూడా సరసంగానే వుంటుందనీ కటువుమనిషిగాడనీ పేరు పడడంచేత వృత్తికూడా చాలాసాఫీగా నడవ నారంభించింది. ఎక్కడ పుచ్చుకోవాలో ఎక్కడ మానెయ్యాలో ఏసమయంలో గుంజాలో ఏసమయంలో చేవోవలాలో ఎప్పుడుబిగబట్టాలో బాగా ఎరిగ మనిషివారు. వృత్తిలో సమస్తమైన కళ్లు సంపాదనలోకూడా సమస్తుడే. ఆదినుండి పొదుపు అలవాటుకలవాడు.ధనార్జనలో నేర్పు, సవ్యముగాను, జాగ్రత్తగాను ఖర్చు

చేసే పరిజ్ఞానము అలవాటు చేసుకున్నారు. స్వాతంత్రంగా ఏదో వృత్తిలో మనము సంపాదించుకోగలమనే ధైర్యంవల్ల గవర్న మెంటు ఉద్యోగానికి ఆశించ లేదు. ప్రజాహితజీవనానికి ఆత్మ స్వాతంత్ర్యానికీ ఎక్కువ అవకాశం కల్పించుకున్నారు. స్వాతంత్ర్యవాంఛ లతనిలో బాల్యమాదిగ నెలకొని వున్నాయి, లేకపోతే ప్రభుత్వోద్యోగమే ఆశిస్తే ఇప్పుడు మాత్ర నెలకు నాల్గు వేలరూపాయలజీతంపుచ్చుకొన్న వైద్యుడుగానో వుండేవారు. రోగ పరీక్షలో హైదరాబాదులో వున్న మేజరునాయుడుగారితో మన పట్టాభి తుల్యుడని యెంతమంది వైద్యశాస్త్రజ్ఞులో అంటువుం టారు. దేనికైనా మంచిరోజులు రావాలిగదా!

పట్టాభి పదవీవ్యామోహం కలవాడు కాడు. ప్రజా సేవాభిలాషి. వైద్యవృత్తిని సుశిక్షితప్రజ్ఞతో సాగిస్తూనే అతడు మన దేశంలో జరుపబడే మహాసభలలోను, రైతుసమస్యల లోను, రాజ్యాంగవ్యవహారములలోను పాల్గొని తత్సంబంధీకులకు అమూల్యసలహాల నందిస్తు కార్యకలాపాన్ని తనచేతి మీదుగా నడిచినా యెప్పుడూకూడా సభాధ్యక్షపీఠము నలంకరింప నిష్టపడేవాడు కాడు.

ఒకప్పుడు కొంతకాలంక్రిందట గంజాంమండలంలో బరంపురంలో ఆంధ్రరాష్ట్రమహాసభ కధ్యక్షత వహించినపుడు "నా కీసభాధ్యక్షపదవంటె ఏమా ఇష్టం వుండదు. నాటికీ

కోటికి చెప్పుచేసినా సిద్ధపడ్డానా అడ్డైనా మిత్రులబలవతం మీదనే'' అన్నాడు. రాజ్యాంగవిషయాలంటే చిన్నతనంనుంచీ ఆసక్తి మెండు. విద్యార్థిగా ఉన్నప్పుడు కాలేజీడిబేటింగులలో ఏదేనా రాజకీయసమస్య వచ్చిందంటే ఆనాడు నిర్మొగమాటంగా ఘాటుగా ఉరుముతూ ఉపన్యసించేవాడు. ఆలాటి సమయంలో అధ్యాపకు లందరూ ఇతడు భావిలో గొప్పరాజ్యాంగవేత్త కాబోతాడనుకునేవారు. దేశీయ విదేశీయ రాజ్యాంగతంత్రాలను వెల్లడించే గ్రంథాలను చాలాశ్రద్ధతోను, పట్టుదలతోను చదివి అందలి విషయాలను అవగతం చేసుకునేవాడు. శాసనసభలలో సభ్యులుగా వుండే చాలామందికి శాస్త్రవ్యవహారసంబంధ చట్టాలను చర్చలు చేసేకాలంలో వాటికి సంబంధించిన సర్వవిషయాలను పూర్వాపరసంబంధములతో చర్చించి క్రోడీకరించి వివరములు లెక్కలతోసహా సమకూర్చి అందజేయడం పరిపాటయిపోయింది. అల్లాసలహాల పొంది తృప్తిపొందినవారిలో పట్టాభిమామగారైన వెంకటరత్నంపంతులు, కృత్తివెంటి పేరాజుపంతులు మోచర్ల రామచంద్రరావు, మొదలయినవారు.

వారు పట్టాభిగారివల్ల పొందిన సలహాలను శాసనసభల్లో చర్చిస్తుంటే ఆభసనమంతా ఊగిసలాడేది. తెనుగుజిల్లాలలో కృష్ణామండలం దేశంలో ఏనూతనోద్యమం వచ్చినా ముందంజవేసి పరవళ్ళు తొక్కుతుంది అందులో మచిలీపట్టణ

మని ఖ్యాతినందిన బందరు మఠీను; 1910 సం॥రంలో వంగ రాష్ట్రవిభజన జరిగినప్పుడు మనదేశంలో బయలుదేరిన వందేమాతరం హడావిడిసందర్భంలో జాతీయప్రబోధం కలిగించిన వారిలో బందరునాయకులే నాయకత్వం వహించారు. వారిలో ప్రధానులు కీ. శే. వల్లూరి సూర్యనారాయణరావు కృష్ణాపత్రికాధిపతులైన ముట్నూరి కృష్ణారావుపంతులు, కోపల్లె హనుమంతరావు, కౌతా శ్రీరామశాస్త్రి, పట్టాభిసీతారామయ్యగార్లు.

ఈముగ్గురువారంతా పత్రికలమూలంగాను, ఉపన్యాసాలవల్లను, హరికథలు మొదలైనవాటివల్లా ప్రచారంజరిపి, ఎక్కువగా తెనుగువారికి రాజకీయచైతన్యం కలిగించారు. ఆసమయంలోనే పట్టాభిగారు జాతీయమహాసంస్థయొక్క నిర్మాణ కార్యక్రమంలో ఏకమైన జాతీయవిద్యను ప్రవేశించేందుకు పెద్దలసహాయంతో బందరులో జాతీయకళాశాలను స్థాపించారు. అదే నేటియాంధ్రజాతీయకళాశాల. ఆయన యాజమాన్యంలోనే చాలాకాలం నడిచింది. తీరిక వేళలో కళాశాలావిద్యార్థులకు బోధకుడుగాకూడా వుండేవాడు. అంతేగాక కోపల్లె హనుమంతరావు, పట్టాభిగారున్ను కలిసి జాతీయవిద్యయొక్క రూపతత్వాలను నిర్వచించే గ్రంథంకూడా వ్రాశారు.

పట్టాభిగారు మన దేశంలో హోమ్‌రూలు ఉద్యమాన్ని మనదేశంలో ప్రచారం చేయడానికి వచ్చిన ఆనిబిసెంటమ్మకు

కుడిభుజమై గొప్ప ఉత్సాహంతో పనిచేశాడు. ఆమె పట్టాభి లోగల విద్యావిజ్ఞానప్రతిభలను, వివిధవిషయపరిజ్ఞానసంపదను, రాజ్యాంగపరిశీలనావేత్తృత్వమును జూచి మిక్కిలి ఆదరం అతనిపై చూపుతూండేది. ఈయన నెలకొల్పిన జాతీయసంఘానికి గొప్పధనసహాయం చేసింది. అనిబిసెంటమ్మకు పట్టాభి అంటే యింతగౌరవం చూపడానికి కారణం ఆతనివిజ్ఞానమే.

ఈ ప్రజాసేవకునకు సహకారోద్యమం అంటే ప్రాణం. సహకారోద్యమంవల్ల దేశము అనేకవిధాలుగా వృద్ధిలోనికి తేవచ్చునని ఆయన నమ్మకం. మన దేశమున సహకారోద్యమం ప్రవేశపెట్టినప్పటినుంచీ ఆయుద్యమాని కెన్నివిధాల తోడ్పడాలో అన్నివిధాలా పనిచేశాడు. పత్రికాప్రచారంవల్ల నలుమూలలకు ఉద్యమాన్ని తొందరగా ప్రాకింపవచ్చునని "ఆంధ్ర సహకారపత్రిక' అను పత్రికను స్థాపించి తానే సంపాదకుడుగా వుండెడివాడు. పాశ్చాత్యదేశాలలో నెక్కడెక్కడ ఈయుద్యమం విరివిగావుందో, ఎన్నివిధములుగా దేశాభివృద్ధి కది ఉపకరిస్తూందో సహకారపద్ధతిని సక్రమంగా నడిపే యెన్నిసంస్థలు ఎక్కడెక్కడ స్థాపింపబడి యెట్టి మహోన్నతదశ నందినవో తెలుపుచూ సంపాదకవ్యాసములలో వ్యక్తీకరించేవాడు.

అంతేగాక పట్టాభి విశ్వప్రయత్నంచేసి సహకారప్రచారంమూలకముగా ప్రజలకు నచ్చజెప్పి బందరులో కృష్ణాకో-ఆపరేటివ్ బ్యాంకు స్థాపింపజేసాడు. నిమ్మట చాలా పల్లెట్రిగా

మాలలో సహకారపరపతిసంఘములను, స్టోర్సు మొదలగు ప్రజోపయోగకరములైన సంస్థలను నిర్మాణించారు. 1937 వ సంవత్సరంలో ఆంధ్రరాష్ట్రసహకారమహాజనసభ సుంకు వేసంగిలో నిం.కుపందిరిలో పట్టాభిగారియధ్యక్షతక్రింద పశ్చిమ గోదావరీమండలములో కొవ్వూరుతాలూకా పశివేదలలో జరుపబడింది. ఆయన తనధ్యక్ష స్థానమునుంచి వచించిన ఉపన్యాసములో చెప్పిన విషయాలు విన్నా చదివినాయతనికి ఈ ఉద్యమంలో ఎంతయనుభవంవుందో చెప్పజాలనక్కఱలేకుండా కాదు.

ఆయధ్యక్షపీఠములో నుంచి లేచి ఆయన ముక్తకంఠంతో సహకారోద్యమముయొక్క పరిణామపరంపరలు, రిజర్వుబ్యాంకు-రూరలు బ్యాంకింగ్, దీర్ఘవాయిదా ఋణములవలన కలిగే లాభాలాభములు, ల్యాండుఎలియనేషనుచట్టము, కమర్షియల్ బ్యాంకులు-అవి పనిచేయవలసిన క్రమపద్ధతులు, కో-ఆపరేటివ్ ఉద్యమము-దానిలో రైతుప్రణాళిక, దానిలోనే కాంగ్రెసుప్రణాళిక వాటి నిలకడలు మొదలైన విషయములను గూర్చి గంభీరోపన్యాసమును గావించినారు.

మఱియు నితెర రాష్ట్రములందువలెనే మనరాష్ట్రములో గూడ నీసహకారోద్యమము సాంఘికోద్యమముగా నారంభింపబడినను, తుదకు ప్రభుత్వంవారపాలనాశాఖలలో నొకశాఖగా పరిణమించినదనియు నది భావిదేశసౌభాగ్యసాధమున కొక

సోపాన మనియు, ప్రజాసేవకులు సేవాభావముతో దీనిని చేప ట్టిరనియు వారు అజ్ఞదాస్యగాను పార్టీమనుష్యులుగాను ఏర్పడి రనియు వివరములతో నొక్కి వక్కాణించెను. పై విషయముల నుగూర్చి చొళ్ళాయిమాటలు చెప్పక కేవలము వాని ఆదాయ వ్యయములు మొదలైన లెక్కలను అణాపైసలుతో గూడ వివరించునప్పుడు ఈనాటి దేశసేవకులు పట్టాభిగారిప్రతిభకు నిర్విణ్ణులైరని చెప్పుటతిశయోక్తి కాదు

అంతటితో నాయన ప్రజాసేవాదీక్ష పూర్తి కాలేదు. మన దేశంలో సంస్థాన ప్రజామండలి యొకటి కలదుగదా! దానికి చాలాయేండ్లు పండిత జవహరులాల్ నెహ్రూ అధ్యక్షుడుగానుండి సంస్థానప్రజాపౌరస్వాతంత్ర్యానికి చాలా పాటుబడ్డారు. ఆయనకు పిమ్మట సంస్థానప్రజామండలికి నవసారాలో జరిగిన సమావేశంలో పట్టాభిగారు అధ్యక్షులుగా ఎన్నుకోబడ్డారు. ఆంధ్రులలో నిట్టిపదవిని పొందినవారిలో నితడే ప్రథముడు. తాను అధ్యక్షపదవిలో నున్న కాలంలో కథేవాడు సంస్థానములోను, నిజాము ఇతరసంస్థానాలలోను, అన్ని సంస్థానాలలోను, సంచారం చేసి ఆయా సంస్థానప్రజల కష్టపరంపరలను విచారించి తెలిసికొని వారిహక్కులను రక్షించుటకు వారిలో స్వాతంత్ర్యస్వాభిమానములను రేకెత్తించుటకు, జాతీయోద్యమబీజములను నాటుటకు వివిధవిషయములపై ఉపన్యాసముల నిచ్చుచు ప్రచారమును సాగించి యా సంస్థానప్రజల మన్ననలను బడసినాడు.

## గ్రంథరచన.

'భువనమునఁ బూర్వసంభృతపుణ్యరాశి
యనుచు నుదయంబు గాంచిన సుగుణనిధికి
వనము పురమగుఁ బరు లాత్మజనము లగుదు
రవనినిధిరత్నపూర్ణయు ఫలించు'

ఆంధ్రదేశంలో సుమారు వెయ్యేండ్లనుండి సారస్వత సేవ పలువిధములుగా చేయువారున్నారు. ఈ యిరువదవశతాబ్దారంభంలో కవికోటి కోటిగుణితమై వివిధజాతులవారిలో గ్రంథకర్తలు గ్రంథరచనా విస్తరిల్లింది. అందులో బ్రిటిషు పరిపాలనారంభమునుండి రాజకీయసారస్వతము భాషాంతరీకరణం మూలకంగా మన దేశంలోనికి దిగుమతీకావడం మొదలు ఆసరుకులో కొంత నాణెమైందీ వుంది. కొంత చెత్తా వుంది. మొగలు సామ్రాజ్యమువిచ్ఛిన్నమై పాశ్చాత్యదేశీయులు మన దేశాన్నాకునే ఉద్దేశంతో అన్యాపదేశంగా యిచ్చట కడుగుపెట్టిపెట్టడంతోనే మన దేశంలోని వివిధపూర్వశాస్త్ర విషయికగ్రంథాలపై వారి కన్ను పడింది. అందులో కొందరు దొంగవాకిటకు మంచం వేసి మన యపూర్వగ్రంథమండలిని మోడలమీద తమదేశాలకెగుమతి చేసుకున్నారు. మన గాంచనీయపు టలకలోలంలోపడి యప్పను చూచుకోక

ముందెప్పుడో చూచుకొని గొల్లు మన్నారు గొంగ పడిన యార్నెల్లకుక్క మొరిగినట్లు. అప్పటినుంచీ మనకు పాశ్చాత్య సారస్వతమే గతైంది. ఇంతకూ చెప్పొచ్చే దేమిటంటే రాజకీయసారస్వతం మన కీనాడు మృష్టాన్నమైంది.

ఆకాలంత విద్యగలసమర్థులు మనలో లేకపోలేదు. కాని తెనుగువారు తెలివితక్కువవాళ్ళు అనుకొనే కొందఱు మూఢులుబయలుదేరివారి పలుకుబడిని, నక్కజిత్తులనీ ప్రయోగించి మనకు రావలసిన కీర్తి ప్రతిష్ఠలను కాజేస్తున్నారు. భారతదేశంలో నేడో రేపో షష్ఠిపూర్తి కావడానికి సిద్ధంగా వున్న అఖిలభారత కాంగ్రెస్ మహాసంస్థ యొక్క కార్యనిర్వాహక సభ్యులౌకాంగ్రెసుయొక్క సంపూర్ణచరిత్రము వ్రాయించడాని కుద్దేశించి దేశమంతటా యందుకు సమర్థు డెవరా యని సింహావలోకనం చెయ్యగా ఆంధ్రనాయకుడైన పట్టాభి వారి దృష్టిపథంలో బడ్డారు. ఆతని ప్రజ్ఞానప్రతిభను కాంగ్రెసుసంఘమువారు గుర్తించి యీమహత్కార్యభారాన్ని ఆయన నెత్తిమీద బెట్టారు. దాసోహ మన్నారు. ప్రారంభించారు.

పట్టాభిగారు గ్రంథకర్త యనిపించుకోడాని కిదే మొదటి మెట్టుగాదు. లోగడ కొన్నిగ్రంథాలను వ్రాసి యున్నారు. అందులో కొన్ని ప్రధాన మైనవి. ప్రాంచిక పరిపాలనావిధానాలు' తరువాతి నాభాషాసూరీయవేత్త కాంగ్రెసుమహాసంస్థ జనన మందిన 1885 మొదలు 1935 వరకు (అనగా గ్రంథ

రచనాకాలంవరకు) సుమారు 50 యేండ్లనుండి ఆ మహాసంస్థ అనేక మార్పులు పొందుతూ వచ్చిన పరిణామస్వరూపాలను, మనదేశంలో ప్రతియేటా ఒక్కొక్కసారి ఒక్కొక్కచోట జరుపబడుతూ వచ్చిన దేశీయమహాజనసభలకు అధ్యక్షత వహించి ప్రసంగించిన మహానాయకులను, వారిరాజకీయాభిప్రాయాలను, ఉపన్యాసాలను, ఆ మహాసభలందు సర్వజనసమ్మతంగా ఆమోదించబడుతూ వచ్చిన తీర్మానాలను, వాటిఫలితాలను తదనంతరకాలంగా దేశంలోను, ప్రభుత్వంలోను, ప్రజాబాహుళ్యంలోను కలుగుతూ వచ్చిన మార్పులను ఈమహాసభలలో పాల్గొంటూ చేదోడు వాదోడుగా ఉండే తదితర కాంగ్రెసు నాయకులను పైవిషయములలో ముఖ్యమైన వాటిమీద వారి అభిప్రాయాలను, వ్యక్తీకరిస్తూ అక్షరాస్యుడైన ప్రతివాడూ చదువుకోగలిగినంత సులభశైలిలోను, రాజకీయవిజ్ఞానులను హత్తుకొనగలిగేటటువంటి హృద్యమైనశైలిలోను, నేషనల్ కాంగ్రెసు సంస్థ ప్రభావాన్ని చూపే సర్వజనసామాన్య తెలిసేటటువంటి సరళశైలిలోను ఈ ఉద్గ్రంథాన్ని తనశక్తి సామర్థ్యాలను, సునిశితబుద్ధిని, అప్రతిమానమేధాసంపత్తును ప్రయోగించి రచించారు.

ఆగ్రంథాన్ని చేతబట్టి యేదేనా ఒకఘట్టం చదవడం మొదలెట్టామా పదేపదే చదువబుద్ధవుతుంది. అందులో ఎన్నో రసవత్తరఘట్టాలున్నాయి. కొన్నిచోట్ల చదువుతూంటే పట్టాభిగారి కున్నవిషయ వివరణసామర్థ్యానికి దంగై పోతాము.

ఆయన రచనాచతురత్వము, సుహార్ద్రభావసంపూర్ణంబైన ప్రతిభా ప్రతిఫలిస్తూ మేధావిశాలత్వము కంట్లకు గోచరిస్తూ 'అమృతవర్షాభి' అనిపిస్తుంది. ఒకప్పుడు సర్వజగత్తుకు ఆదర్శప్రాయమైనది గన్న ప్రాచ్యసామ్రాజ్యవైభవముతోను, ఆచార్యకస్థానముగ నొప్పు నానాకళావిజ్ఞానసంపత్తితోను, అన్యదేశప్రజాయత్నసాధ్యము కాని చమత్కారకార్మికపరిశ్రమలతోను, ప్రబలమై సప్తద్వీపపర్యంతం విశ్రాంతమైన భూరివాణిజ్యసంభూతితోను, ఏసునకు ముందు అనేక వేండ్లక్రిందటనే నాగరికతాగ్రగణ్యతకు ప్రధానస్థానముగ నెంచబడుచు సకలకళలకు నిఖిలవిజ్ఞానసంపత్తికి గురుపీఠమలంకరించిన యొకమహాజాతి కాలవశమున నిర్వీర్యమై అపగతస్వాతంత్ర్యమై పరాధీనమై దీనభాసినమై తిరిగి తన పూర్వస్థానౌన్నత్యమును పొందుటకు పడెడి ఆవేదనయు చేసిన విశ్వప్రయత్నములు, అనుభవించు నాపదలు క్రమానుగతముగా ఈ పవిత్రగ్రంథమునందు వివరింపబడుట దేశీయ జాతీయ రాజకీయ వాఙ్మయమునందే గాక ప్రపంచ రాజకీయసారస్వతమునందుకూడ ఈహైందవజాతీయమహాసభా The History of the Indian National Congress చారిత్రము అగ్రస్థాన మలంకరింపగలదనుటలో నావంతయు సందియము లేదు.

నాటకోపదేశము. ఈగ్రంథము పలువిధములైన ఉత్తర భాషలలో పరివర్తనమందుటయు, కాంగ్రెసుమహాసభ యొక్క-

అర్థశతాబ్దోత్సవసమావేశమున బహిర్గతమగుటయు కృతికర్త యొక్కయు, చరిత్ర భావికాలపు దేశసౌభాగ్యప్రవృత్తిని వెల్లడియగుచున్నది.

## ౬

## ఆ కా శ వా ణి.

'ఒకచో నేలను బవ్వళించు నొకచో
నొప్పారు పూసజ్జపై
నొకచో శాకము లారగించు నొకచో
నుత్కృష్టశాల్యోదనం
బొకచో బొంత ధరించు నొక్కొకతఱి
యోగ్యాంబరశ్రేణిలె
క్కకు రానీయఁడు కార్యసాధకుఁడు దుః
ఖంబుఁ సుఖంబు న్మదిన్'

భరతఖండంలో ప్రాచీనకాలంనుంచీ నేటివరకు యేకాలాన్ని పరిశోధించి చూచినా [illegible]యపూర్వప్రతిభాశాలురైన మహాకవులు, విద్వాంసులు, నాయకులు, వర్తకులు, సమ్మోహనవిద్యాప్రవీణులు, మతకర్తలు లెక్కకు మిక్కిలిగానున్నట్లు కనపట్టును. అయితే యీ తెగలన్నిటిలోను ఎక్కడో కొందఱు మాత్రమే తమ హృదయకుహర మందున్న భావపరంపరలను

తమదివ్యవాణిద్వారా యనుకూలమైన కాలంలో దేశమంతటా విరజిమ్మేవారికూడా లేకున్నది.

ఏఉద్యమంగాని దేశంలో అభివృద్ధిగా ప్రచారం సాగాలంటే యెక్కువలో పరోక్షపూర్వకంగా ఇతరసాధనములద్వారా ప్రచారపరియత్నం చేసేదానికంటె ప్రత్యక్షంగా నిలబడి చేసే ప్రచారం యొక్కువ లాభకారిగా వుంటేతీరుతుందన్న విషయాన్ని ఏమాత్రం సందేహం కలవాళ్లైనా కాదనలేరు. ప్రచారవిజృంభణానికి సాధనాంతరాలు లేకపోలేదు. పదులూ వందలూకూడా వున్నాయి. వాటిల్లోను ప్రధానస్థానాలను ముద్రణయంత్రాలు ఆక్రమించేసి వున్నాయి. విదేశీయుల పలుబడి వచ్చిన కొత్తకాలంనుంచి ఆసాధనాలు యింకా యింకా కొత్తకొత్తవి బయలుదేరుతున్నాయి. ఈసాధనాలన్నటిని తలదన్నినది వక్తృత్వం అంటే ప్రచారకుడు ప్రేక్షకుల కభిముఖంగా నిలిచి స్వహృదయభావాలను నిష్కల్మషంగా వెల్లడించడమన్నమాట. తక్కినసాధనాలన్నీ పరోక్షమందుండేవి కాబట్టి యవి నిష్కాపట్యాన్ని వెల్లడించలేవు. అందుచేతనే వక్తృత్వం (ఉపన్యాసం) ద్వారా చేసినప్రచారం చిరస్థాయి అవుతుంది."

• మనదేశంలో తెల్గు ప్రచారానికి లెక్కలేనంతమంది మహావిద్వాంసు లున్నారు. వారిలో కొందరు పరాయిమనిషి

ఉన్నచోట నోరువిప్ప లేరు. కొంత మందున్నా బడ బడా వాగేస్తారు. కొంతమంది కాకితంమీద కలంపెడితే కలియుగ వైకుంఠం కనపడేలా వ్రాస్తారు. సభల్లో కెడితే కాళ్ళు సేతులు స్వాధీనంతప్పి దడదడ లాడుతారు. ఇది సాధారణంగా మనకళ్ళయెదుట రోజూ కనిపించేదే? వ్రాయసకాడైతే వాచాలత్వం పూజ్యం కావడం, వాచాలుడైతే లేఖరి కాలేకపోవడం సహజంగా లోకమందుంటూ వుంది. ఈరెండూ పట్టుబడడానికి పూర్వజన్మసుకృతం ఉండవలసిందే. అట్లాంటిపూజనీయులు మనలో వేళ్ళమీద లెక్కపెట్టదగినవారుగా ఉంటారు. అయితే భారతీయులై ప్రత్యేకంగా ఆంధ్రులైనవారిలోగూడా తమ దేశంలోను విదేశాలలోనుకూడా తమగంభీరవచఃప్రవాహధోరణిని చవిచూపించి దిగంతవిశ్రాంతయశోవిశాలురైన వారిలో వివేకానందస్వామి, రామకృష్ణపరమహంస, రాజారామమోహనరాయ్, బాలగంగాధరతిలక్ మొదలైన పెక్కురు మహావక్తలున్నారు అయితే వారంతా మతప్రచారకులే.

రాజకీయోద్యమప్రచారానికి ప్రధానాంగము ఉపన్యాసమని పదేపదే చెప్పనక్కరలేదు. వేలాదిజనులలో నున్నత స్థానమున నిలబడి గంటలతరబడి మాట్లాడడమనేది గొప్పప్రజ్ఞయే. ఆంధ్రులలో ఇట్టిప్రజ్ఞావంతులలో సర్. ఆర్. వెంకటరత్నం నాయుడుగారొకరని తెలుగుసోదరులంతా యెరుంగుదురు. కొంతకాలము వారికి శిష్యపరమాణువుగ మనపట్టాభి

కూడా గురుశుశ్రూషాఫలితంవల్ల కాబోలు వక్తృత్వంలో మంచిఉపజ్ఞ కలిగింది. దాన్ని ఫలవంతంగా చెయ్యడానికి యను భవంకూడా అత్యవసరమే. పట్టాభిగారి విషయంలో కేవలం వాగతితో కనాలి.

ఆయన ఉపన్యాసం గర్వరహితంగానూ, ఉద్రేకపూరిత మైన శబ్దాడంబరసహితంగానూ ఎప్పుడూ వుండదు. చెప్పదల చుకున్న విషయాన్ని సహేతుకముగను, సప్రమాణము గను, ఆకర్షణీయంగాను బలపరచి శ్రోతల ఆనందసాగరం లోను; ఆశ్చర్యతరంగాల్లోను ముంచివేసి ఊగించే ప్రజ్ఞవుంది పైగా ప్రతిమాటా మధురరసాలను విరజిమ్మేటట్టుగాను, అమృ తం తొణికిసలాడేటట్టుగాను వుంటుంది. ఒకప్పుడు భావోద్రే కాన్ని మరొకప్పుడు ఉత్సాహాన్ని కలిగిస్తుంది. నవరసభరితమై సభారంజకమైన ఆయన ఉపన్యాసానికి ముగ్ధులు కానివా రుండరు.

పట్టాభి మాతృభాషలోను, హిందూభాషలోను, ఉర్దూ మొదలయిన దేశీయభాషల్లోను నిరంతరము ఎడతెగని పరి శ్రమవలన సునిశితపాండిత్య మలవరచుకొన్నాడు. ఆయన ఏభాషలో ఉపన్యసిస్తున్నా ఇతరభాషాపదముల కలగలపూ వుండదు. నిర్దుష్టమై సరళమై సుధామాధురీలహరిని బోలి నడు స్తుంది. పైగా ఆయన ఉపన్యాసంలో మాట్లాడేభాషకు అను

గుణమైన భాషాసాంప్రదాయసిద్ధములైనపదాలు, సామెతలు, జాతీయములు, చాటువులు-పర్వతప్రదేశాన్నుంచి కొండదిగువ సెలయేటిలోనికి చమత్కారంగా నీరు దొర్లినట్లు దొర్లుతాయి. ఎన్నిగంటలు మాటలాడనివ్వండి మనము ప్రతినిత్యమూ అలవాటుగా వాడేవి మనభాషలో ఎరువుతెచ్చుకొన్న ఇంగ్లీషు మొదలయిన అన్యభాషాపదజాలములో నొకటైనా జారడమంటో వుండదు. ఇల్లాంటి మాటలాడే శక్తిగలవా రరుదుగా వుంటారు. లోగడ చాలాకాలం మదరాసు జస్టిస్ మంత్రివర్గాని కగ్రస్థానాధిపతియై ఆంగ్లసారస్వతాభిమానియై పండితుడై భాషాత్రయీవేత్తయై రాజకీయవేత్త యనిపించుకొని ఆచట మంత్రిపదవికి తిలోదకాలిచ్చి దివి కేగిన శ్రీ పానుగల్లురాజా వారి కుండేదిట. తర్వాత ఆంధ్రరత్నమన్న పేరునకు సార్థకత స్థిరీకరించుచున్న దుగ్గిరాల గోపాలకృష్ణయ్యగారుకూడా ఉపన్యాసవేదిక నెక్కి దిగేవరకూ ఐక్యకంఠంతో ప్రాచీనాంధ్ర భాషాసాంప్రదాయపరిదర్శనమా యేమిది యనుకొనునట్లు మహాసభపై సమ్మోహనాస్త్రం విసిరినట్లు భాషపరంపరలను గుప్పేవాడు.

బొంబాయి నగరంలో ఒకప్పుడు సమావేశమైన దేశీయ మహాజనసభలో పట్టాభి ఒకతీర్మానంమీద వందలాది మాల్వీలు, ఉర్దూపండితులు వుండగా ఉర్దూభాషలో అనర్గళ

యింకా యెంతమందో వాదోపవాదాలు చెయ్యడానికి వరలోని కత్తులను బయటకు తీసి పదును పెట్టుకొని సిద్ధంగావున్న యోధులవలె సంసిద్ధులై యున్నారు. పట్టాభిగారి ఉద్ధండపాండిత్యప్రతిభ కాసభలో వున్న మాల్వీలు, ఉద్ధండపండితులు నిశ్చేష్టులై నిర్విణ్ణులైనారు.

పట్టాభిగారికున్న వాక్ప్రతిభావాదశక్తి యప్రతిమానము. ఒకప్పుడాయన ఎదిరివాదనమును ఖండ ఖండాలుగాచేస్తూ, తన వాదనను బలపరచుకొని నిర్ధారించుకోడానికి పన్నే యుక్తులను హేతువాదములను తద్వ్యతిరేక శల్యములను వేయిగళ్ళతో లక్షచెవులతో వింటూన్న ఆసభలోనే యున్న ప్రసిద్ధపురుషుడు ప్రక్కనున్న తన స్నేహితునితో "అహా! ఏమి యద్భుతవాదశక్తి. ఆయుధానికి రెండువైపులా పదును పెట్టి మూడో వైపున శిలాకర్కశములైన కఠినదంతాలు పెరిగించాడుగా బోలు ఈయన డాక్టరయ్యాడు కాని లాయరే అయివుంటే హైకోర్టులో ప్రాక్టీసంతా యీయనే గుత్తగొనేవాడు." అన్నాడు. ఆస్నేహితుడామాటలు విని అందుకు సందేహమా అన్నాట్ట. పట్టాభివాదనాబలము ప్రతివాదులకప్రతిహతము, అనివార్యమూను. ప్రపంచంలో ఎవరికీ తట్టని ఊహాలాయనకు తట్టడంవల్ల వాళ్ళు చీకటికింది దీపాలవలె నెలనెలబోతూ కళావిహీనులై [illegible].

ఒక సంవత్సరం పాట్నాలో అఖిలభారతకాంగ్రెసు సంఘసభ జరిగింది. దానికి రావలసినవాళ్ళంతా వచ్చారు. ఎంతో తటంగం జరుగవలసివుంది. ఆసభలో నేదో యొక హింశంమీద మనపట్టాభికీ జహ్వాహరుపండితుని జనకుడును, న్యాయవాదవృత్తిని విసర్జించేవరకు యూరపుఖండంలో న్యాయవాదిగావుండి యచటి న్యాయస్థానాలను తనవాగ్ధాటి శబ్దించే ఊగితలూగించిన స్వర్గీయమోతీలాల్ నెహ్రూకిని వాదప్రతివాదనలు చెలరేగినవట. ఆప్రతిద్వంద్వు లిద్దరు గంటలకొలది యొకరినిమించి యొకరు చూపుతూ వచ్చిన వాదనాపటిమ, వాక్చాతుర్యలను, యుక్తిప్రయుక్తులు, ఎత్తిపొడుపులు, విద్వన్మణులకు పరికృతిచిహ్నములైన యూసకింపులు, [illegible] సభ్యుల నందరిని చకితులుగాను, విభ్రాంతులుగాను చేయ్యాసి మేకాకుండా పట్టాభిలోగల యనన్యదుర్లభమైన ప్రతిభావిశేషమునంతము ఖముల ప్రకాశించి సభామండపం యావత్తూ జ్యోతిర్మయం అయిందట.

# ౭

## పత్రికా ప్రచారము.

సత్ప్రౌఢవిహారులైన సిఫ్రుణుల్
నిందింపనీ మెచ్చనీ

ఖ్యాతిం జెందిన సంపదల్ నిలుచునే
గాఢంబుగా సాగనీ
ఘాతం బప్పుడు పొందనీ నియతిమై
గానీ యుగాంతంబునన్
నీతిశ్లాఘ్యపదంబు దప్పునగదా
నిత్యంబు ధీరోత్తముల్."

ఏ దేశంలోగాని యేనూతనోద్యమాన్నైనా ప్రచారం చెయ్యాలనుకుంటే దానికి ప్రధానాధారాలు రెండుమాత్రమే. ఒకటి వక్తృత్వం. రెండవది వార్తాపత్రిక. అది నాగరికత వ్యాపింపచేయడానికున్నూ సాధనంగా ఉంటాయి. పత్రిక నడపడం అనే వ్యవహారదక్షత కొంతో నేర్పుండాలి. వివిధప్రాంతములలోని సమాచారాలను ప్రకటించడం, లోకజ్ఞానాన్ని పెంపొందించే వ్యాసాలనే వేసుకోవడం, ఇంకా ఎన్నో కష్టాలుంటాయి. మన దేశంలో మహోన్నతస్థానాన్నాక్రమించిన పత్రికలు చాలాతక్కువ. కొన్ని పుబ్బలోపుట్టి మఘలో మాడిపోతాయి. కొన్నింటి కేడాదిలోనే మూసికొంటుంది. దీనికి కారణాలెన్నో వున్నా అసలు కారణం సంపాదకుని అసమర్థత.

సాధారణంగా మానవప్రపంచంలో మాటలాడగలవాళ్ళు కలమాడించలేరు — కలమాడించేవారికి నోరు పెగలదు. మనపట్టాభి యీ రెండింటల్లోనూ ప్రముఖతను పొందినవాడే.

నోరు విప్పేడా గంటలాదిగ గణగణమోగుతుంది. కలంచేత పట్టేడా కలకల్లాడవలసిందే. ఈయనకూడా వార్తాపత్రిక నడపాలనే ఉత్సాహంకలిగింది. వెంటనే లేడికి లేచిందేప్రయాణమన్నట్లు లేవదీసారు మూడోనాటికి పేరేమి పెట్టడమా అని ఆలోచించి దినవాణి, తరవాణి, కొరడా, బిరడా యిలాటి పేర్లు పనికిరావు. పేర్లోకూడా జీవచ్చైతన్యం ఉండాలి అని తమపత్రికకు "జన్మభూమి" అని నామకరణం చేసారు. చూశారా పేరెంత పఖడబందీగావుందో—

అయితే మొదట్లో మాతృభాషలో నడుపుదామా? రాజకీయభాషలో నడుపుదామా అని యోచించి యోచించి చివరకు ఆంగ్లభాషలోనే నడపడానికి నిశ్చయించారు. అప్పటి దేశకాలపరిస్థితులనుబట్టి ఆంగ్లపత్రిక అవసరమైంది కూడా. దాని కారణాలుగూడా లేకపోలేదు. అదంతాచెప్పి మిమ్మల్ని విసిగించడ మిష్టంలేదు. జన్మభూమికి మనభాషలో సరియైన అర్థం పుట్టినచోటుఅని. సరియైన ఇంగ్లీషు మాట Birth Place

పట్టాభిగారి జన్మభూమిలోని వ్యాఖ్యలను, సంపాదకీయ వ్యాఖ్యలను చదువుతూన్నప్పుడు అందలి సునిశితవిమర్శనా చాతురీగరిమ, వివిధవిషయ కవిపేచన పరిజ్ఞానము సూటిగావేసే పోటిమాటలు, ఇడయమ్ము, సప్ప సూక్ష్మ పాయపత్రిక బనము పత్రి

కాధిపతి సంపాదకుడున్నైన ఆయనప్రతిభ ప్రతిఫలించేది. ఆయన అసలే నిర్మొగమాటమైన మనిషి. అందులోను ప్రజాబాహుళ్యానికి సర్వాంగసుందరంగాను, విజ్ఞానవిహితంగాను, జాతీయోద్యమాంకురాలు వెల్లివిరిసేలాగాను ప్రచురించే తన పత్రికలో అలాటి అసభ్యాలకి తావుండనిస్తాడా?

జన్మభూమిపత్రిక పట్టాభిగారి జన్మభూమిలో నడిచింది. యనతికాలమేమైనా అప్పత్రిక తన యశోవల్లికను భారతదేశమంతా అల్లుకోవడమే కాకుండా విదేశాలకు పయనించి అక్కడి విజ్ఞానవేత్తలను, గొప్పగొప్ప పత్రికాధిపతులను, పత్రికాపాఠకులను, భారతీయప్రతిభావైశద్యంతోను, ఆవేశపూరితగంభీరవచోమాధుర్యంతోను, సుప్రతిష్ఠితహైందవభావపరంపరలతోను దిగ్భ్రమ నొందజేసినది.

ఆంధ్రవిజ్ఞానవేత్త, వైద్యవిద్యావేత్త, జాతీయవిజ్ఞానజీవననిర్మాత యైన పట్టాభి పత్రికాసంపాదకత్వమును త్యజింపకుండా బొంబాయి, కలకత్తా, అలహాబాద్, లక్నోలవంటి యేమహానగరంలోనైనా ఆంగ్లదైనికపత్రికకుగాని, ఆంగ్లవారపత్రికకుగాని సంపాదకుడుగా వుండివుంటే ప్రపంచమందలి సుప్రసిద్ధపత్రికాధిపతులను లెక్కవేసేటప్పుడు ఒకటోవాడుగానో, రెండువాడుగానో వచ్చియుండేవాడు. అంతేగాకుండా హిందూదేశపత్రికాసంపాదకమండలికి నాయకమణిగా విరాజిల్లుచుండెడివాడు. కాని యీ మేధావి దేశంలోని అస్వ

విధములైన ఉద్యమాల్లోను తీవ్రప్రచారం చేయవలసి వచ్చినందున నారోగ్యతను పొందలేకపోయినారు.

పట్టాభిగారికి ప్రజ్ఞ ఒకదాల్లోవుండి ఇంకొకదాల్లో లేక పోలేదు. ఏనూతనవిషయాన్నిగాని, నిమిషాలమీద తప్పితే గంటలమీద అవగాహన చేసుకునే బుద్ధికైశద్యంవుంది. ఇన్ని లోకవృత్తాల్లో తలదూర్చి పనిజేసే ఆప్రజ్ఞాధురంధరుని వ్యవహారదక్షుడనికూడా అనితీరాలి. ఏనూతనవ్యవహారం ఆయన చేతిలోబెట్టినా అరటిపండువొలిచేటంత సునాయాసంగా చేసి పారేసేవారు. అసలాయనకు క్రొత్తేమిటి? అన్ని హ్యాహ్యావిలే. వ్యవహారనిర్మాణదక్షతలో అందెవేసిన చెయ్యి. వ్యాపారసంబంధమైన వ్యవహారాలను, వందలు వేలు చిక్కులు విడదీసి పరిష్కరించడంలో గొప్పనేర్పు సంపాదించారు. అన్ని ఆస్తులలెక్కలను ఎంతగడవగొయ్యిగావున్నా నిమిషాలమీద అణాపైసలతోకూడా చిక్కులు విడదీసేవారు.

బ్రిటిషుప్రభుత్వంలో కొన్ని ఏండ్లనుంచీ వేలాదిజీతాలను పుచ్చుకుంటూ పెద్దపెద్దడిగ్రీలు, బిరుదులూ తగిలించుకొని ప్రత్యేకప్రభుత్వశాఖలలో ప్రధానోద్యోగులుగా పనిజేసే వందలాదినాయనమ్మలు మాసాలకి మాసాలు లెక్కలు కట్టికట్టి గుంజుకొని యహోరాత్రాలు క్రిందా మీదా పడి తుదకి తప్పుడు లెక్కలే తయారుచేసి ప్రభుత్వంవల్ల చివాట్లు

తింటూ బాసిసలు కాబట్టి గడగడలాడుతూ దొరతనానికి చేతు లొగ్గేమాదిరి కాకుండా వట్టాభిగారు మారకపు రేట్లు రేపియో, బాంకింగ్ ఇంకా ఇతరములైన ఆర్థికసంపత్తిని బలపరిచే యనేకవిషయములను తృణప్రాయంగా త్రుటికాలంలో అనా యాసంగా పైసలతో కూడా పడగొట్టే ప్రాజ్ఞత కలవారు. ఆర్థికశాస్త్ర విషయములను అన్యదేశాల కూడా పోయి నేను ఆర్థికశాస్త్రం లో గొప్పయని తాను చెప్పుకుంటూ ఇతరుల మెప్పులనందు కుంటూ వచ్చిన వారితో సమానులుగా తూగుతారు, అట్టి యఖండవ్యవహారిజ్ఞానదీపిక ఆయనలో వుంది.

ఆలోకవ్యవహారికను చెప్పుడు సంకుచితభావాలకీ, చిన్నచిన్న సంస్థలను స్థాపించడానికి యత్నించ లేదు. ఏది మొదలుపెట్టినా వందలాదిపేదలు బ్రతకడాని కాధారంగా వుండేది. విరివగా లాభాలు వచ్చేది పెద్దయెత్తుగా ఆరంభించే వారు. ఆరంభించినదగ్గిరనుంచీ అడుగడుక్కీ అంచనాలు వేస్తూ యెంతటివారైనా బోల్తాకొట్టించి కార్యం సాధించి, కార్యశూరు డనిపించుకున్నారు.

ప్రతిరాష్ట్రంలోను జీవితభీమ కంపెనీలు విశేషంగా బయలుదేరి విరివిగా లాభాలు తీస్తూ దినదినాభివృద్ధిగా సర్వతోముఖంగా విజృంభించి బాగుపడటం చూశాడు. ఆంధ్ర రాష్ట్రాని కూడా ప్రత్యేకంగా ఆంధ్రులకొక భీమాకంపెనీ

వుండితీరవలసిందేనని యోచించి తనవ్యవహారదక్షతను, పలుకుబడిని, ధైర్యాన్ని ఊతగా జేసుకొని ఆంధ్రయిన్స్యూరెన్సుకంపెనీ స్థాపించాడు. అదియిప్పుడు హిందూదేశంలో ఇంచుమించుగా అంతా శాఖోపశాఖలుగా విస్తరిల్లి క్షణక్షణాభివృద్ధి పొందుతోన్నది. మహానగరాలన్నిటిలోకూడా యీకంపెనీకి బ్రాంచీలు స్థాపించాడు. కాని కొన్ని కారణాంతరాలచే తాను ఆ కంపెనితో సంబంధం వదలుకున్నాడు.

అంతటితో ఆగాడా! హిందూస్థాన్ ఇన్స్యూరెన్సు అనే సంస్థను స్థాపించాడు. ఈనాడు దేశంలో నాల్గువేపులకు ప్రాకి గొప్ప వ్యాపారం నడిపిస్తూన్న భారతలక్ష్మీబ్యాంకు, ఆంధ్రబ్యాంకులను స్థాపించాడు అవి యిప్పుడమోఘంగా పని చేస్తున్నాయి. ఈసంస్థలను స్థాపించడంలో ఆయనచూపిన ఓపిక, ధైర్యము, పరోపకారపారీణత మెచ్చుకోతగ్గదే. ఆ పిమ్మట కొంతమంది మిత్రులతో కలసి హిందూస్థానీపబ్లిషింగ్ కంపెనీ స్థాపించాడు. ఆలిండియా స్పిన్నర్సు అసోసియేషన్ ఆంధ్రశాఖ స్థాపించి జనులందరకు చౌకధరలకు వస్తువులందే యేర్పాటు చేశాడు.

ఇవన్నీ యతని కార్యనిర్మాణదక్షతకు గీటురాళ్ళు. పట్టాభి దురదృష్టవశమున నిర్భాగ్య బానిస దేశంలో పుట్టకుండా స్వాతంత్ర్య మనుభవించే యేదేశంలో పుట్టినా ఆతడు

ఏ అంతర్జాతీయ పత్రికా శాస్త్రవేత్తగనో, ఏ లార్డ్సు క్సభ్యుడుగనో, ఏ ఫైనాన్షియల్ మినిస్టరుగానో యుండియుండేవాడు. మానవుని భావౌన్నత్యం తెలిసికోవడం తన దేవతలకేగాని మానవ ప్రపంచాని కెప్పడమూ సాధ్యం కాదు.

## ౮

### కాంగ్రెసు సేవ

"పరిపాలనాదోషవప్రభేదన మొన
ర్పంగ గాంధిమాట ఫిరంగిగుండ్లు
రంధ్రాన్వితాదాయ రంకులు వధియింప
బడ గాంధిమాట తుపాకిరవ్వ
హైందవ నిర్బంధనాదర్శనములఁగోయ
రహి గాంధిమాట వజ్రింపుతునక
భారతీయసౌఖ్య వనవృక్షములఁ గొట్టు
టకు గాంధిమాట గొడ్డంటిదెబ్బ
దేశవిప్లవ శాసనాబ్ధిశతరణ
కరణతరణియై గాంధివాక్సరణి ధరణి
కలుములకు తోట సౌఖ్యమ్ము కలుగుబాట
అభయములకోట గాంధిమహాత్ము మాట."

మొదటినుంచీ యిట్టిలోకోత్తరపురుషుని యడుగుజాడలలో నడచిన పట్టాభిభావమార్గ మింకొకవంక కెట్లుపోవును. ఆత డచంచలజాతీయవాది. ఆదినుండి కాంగ్రెసుసభ్యత్వమును స్వీకరించినాడు. మన దేశమంతటా రాష్ట్రంబులలో ప్రతి ఏటా జరుగుతూ వచ్చిన దేశీయమహాసభలకు, కాంగ్రెసుసంఘసభలకు, కార్యనిర్వాహకవర్గసభలకు హాజరయ్యేవాడు. అక్కడ చేతులు నలుపుకుంటూ కూర్చోకుండా తానుకూడా సభా కార్యక్రమాల్లో భాగంపంచుకునేవాడు. అంతేకాదు ఒక్కొక్కప్పుడు ప్రధానపాత్రనే ధరించేవాడు అవసరమువెంబడిని క్లిష్టపరిస్థితుల్లో తగినసలహాల నిచ్చేవాడు. ఆ కారణంచే అనతికాలంలో మహామేధావంతుడనీ, దేశసేవకాగ్రగణ్యుడని రాజకార్యధురంధరుడని పేరుపొందాడు.

పట్టాభి ముఖ్యంగా నాసభలకు హాజరైనప్పుడు నాంధ్రరాష్ట్రవిషయకములైన సమస్యలుమీద దీక్షగా కృషిచేశాడు. నేనాంధ్రాభిమానిని అని నిరూపించాడు. కాంగ్రెసుసేవకు ప్రధానాంగములైనవి నిర్మాణకార్యక్రమము, అసహాయోద్యమము నని విశ్వసించి వాని నిర్వాహణమునకు యథాశక్తిగా పాటుపడ్డాడు. మహాత్ముని రసనాగ్రమునుండి వచ్చు నిగమములను సుగమములుగా విప్పి చెప్పగల భాష్యకారుడని, ఆతని ప్రవచనములకు రచనలకు వ్యాఖ్యాత అనీ మెప్పుపొందాడు.

ఒకప్పుడు కాంగ్రెసు చీలికలై వామపక్షము, కుడిపక్షమునని వేరుపడిపోయి వామపక్షమువారు కాంగ్రెస్సువాదులకు శాసనసభాప్రవేశ మనవశ్యకర్తవ్యమని ఆందోళన మొదలెడితే కుడిపక్షంవారు కూడదన్నారు. ఆపరిస్థితుల్లో పట్టాభి కుడివైపునే వుండి శాసనసభలలో మంత్రులకు రాజ్యాంగవిషయికసంపూర్ణాధికారము, శాసనసభామోదితములైనచట్టములను గవర్నర్లు రద్దుపరచే యధికారంరద్దయి యవి యనులుజరిగే అధికారము లభించువరకు శాసనసభాప్రవేశ ప్రయత్నము వ్యర్థమని నిరుపయోగమని గుండెకొట్టుకొని వాదించి వద్దువద్దని ఢంకా బజాయించి చెప్పాడు.

మంచివున్నచోటే చెడ్డావుంటుందికదండీ! అవి రెండూ కవలపిల్లలుగా! చూడండి గాంధీమహాత్మునికి మిత్రకోటిలోని వారంతా యీవిధంగా మొరపెట్టుకుంటే మహాత్మునికిబంధువర్గంలోనివారు గూడాపురాసిదార్లు అయిన రాజాజీప్రభృతులు పైశాసనసభా ప్రవేశ సమస్య రావడంతోటే చాటుచాటున, చంకలెగరేసి పదవీవ్యామోహా పాశబద్ధులవడంచేతో; రాజ్యాంగము ఘంటాపథంగా నడుస్తుంది. ఫరవాలేదని భ్రాంతి పడో యెన్నికలు రావడంతోటే దిటుతో అహోరాత్రాలు ప్రచారంచేసి తాముకూడ అభ్యర్థులుగా నిలబడి జయమంది శాసనసభ్యులై. అంతఃపురం మంత్రులై యేం బావుకున్నారో, యెన్నితికమకలు, అవస్థలు పడ్డారో కళ్ళారాచూచాంగా!

అటుపిమ్మట వారంతటవారే మాకీపదవులొద్దు మొఱ్రో అని బయటపడ్డాక పట్టాభిగారి యభిప్రాయము సరియైనదే యని పెద్దలుగ్రహింపలేదా! పట్టాభిస్నేహితులు కొందరు నువ్వు కూడా శాసనసభకభ్యర్థిగా నిలబడమనిబోధించి నానాచివాట్లు తిన్నారట పట్టాభిచేత నిజమేనేమో?

నిర్మాణకార్యక్రమంలో నిర్మలవిశ్వాసం కలిగియున్న పట్టాభి అఖిలభారతచరకాసంఘసభ్యుడుగను, ఆంధ్రరాష్ట్ర చరకాధ్యక్షుడుగను ఉండి ఖద్దరు ఉత్పత్తికి, గ్రామపరిశ్రమల ప్రోత్సాహానికి తీవ్రమైన కృషిచేశాడు. అస్పృశ్యతానివారణ మంటే పట్టాభి కభిమానం మెండు. ఇది కాంగ్రెసుప్రణాళికలో చేరకుండానే విద్యార్థిదశలో గురుపాదులు సర్ ఆర్ వెంకట రత్నంనాయుడుగారి ఉపదేశప్రోత్సాహములవల్ల హరిజనసేవ నారంభించాడు. ఆ రోజుల్లో బందరువంటిపట్టణంలో బ్రాహ్మణ గృహస్థుయిన పట్టాభి హరిజనులను తనయింటిసేవకులుగా నియమించి అస్పృశ్యతానివారణ కాదర్శకుడైనాడు.

## ౯

## శా స్త్ర ప్ర బో ధ ము.

"విద్యాభోజులు రాజరాజులు కవుల్
వీరవ్రతుల్ కృష్ణశా

ట్రాఫిద్యాల్ పెకుూరు జన్మమందిన పవి
త్రాంధ్రింబె మోహాంధమై
అద్యారబ్ధమహోద్యంబునకు రా
దచ్చోటనిస్తేజమై
విద్యార్థిపృథ యస్తమించెనని యు
ర్విన్నింద పాలౌదురే?"

ఆహా! మూడుకోట్లమంది సుపుత్రులం గన్న యాంధ్ర మాత యెందులకో కన్నీరిడుచున్నది. ఎందులకో యననేల? తోడికాంత లందరుస్వతంత్ర భూషణాంబరధారిణులై ప్రత్యే కరాష్ట్రవైభవానువిలసితలై కళ్ళు ఫెళ్ళు మనుచుండ మనతల్లి కిది తలవంపుగాదా? ఆంధ్రపుత్రులు నిర్వీర్యులా? తోడి వారలకు ఏవిషయంబునను దీటులేకాని దీనులు కారుగదా? తమమాతృమూర్తి దీనత నడంపలేరా?

పట్టాభి నిలువునా ఆంధ్రుడే. ఆరూపములో ఆవేష ములో, అభిభాషణములో, అభిప్రాయాలలో, అభిమానంలో, అదీ ఇదీ అననేల అన్నిటిలోను ఆంధ్రిత్వంతో లుకాడుతూ వుం టుంది. ఎన్ని దేశాలో మనతో సమానప్రతిపత్తి లేనివి ప్రత్యేక రాష్ట్రాలు సంపాయించుకున్నాయి. అయితే దేశాంన్నంతనీ భాషాప్రయుక్త రాష్ట్రపద్ధతిని విభజన చెయ్యందే ఆయా రాష్ట్రములు ఆర్థికంగాను, వైజ్ఞానికంగాను, ఆధ్యాత్మికంగాను,

బలవత్తరంగాను వృద్ధిపొందజాలవనే అభిప్రాయము విశ్వాసముగల పట్టాభి ఆయుద్దేశాన్ని మనసులో బెట్టుకొని 1911 - 1912మధ్యలో అనగా ఇప్పటి కించుమించుగా ముప్పదిరెండేండ్ల క్రిందట ప్రత్యేకాంధ్ర రాష్ట్రముయొక్క అవశ్యకతనునిరూపిస్తు ఆంధ్రరాష్ట్రము అవసరమా కాదా (Anpdra Provinse for against)అనే గ్రంధం విశ్వసనీయము లైన ప్రమాణాలతో వ్రాశాడు.

మన దేశంలోని ఆంధ్రనాయకులు చాలామంది సమయానుకూలముగా అవసరం వచ్చినప్పుడు ప్రత్యేకరాష్ట్ర నిర్మాణావశ్యకతనుగూర్చి యనేకవిధములుగా ప్రబోధంచేస్తూనేవున్నారు. ఈముప్పదియైదేండ్లనుండీ కాని అదెందుచేతనో మందుతిన్న పామల్లా మందకొడిగానే వుందిగాని రెచ్చిల్ల లేదు. మన దేశంలో కాంగ్రెసువారు మంత్రిపదవులను స్వీకరించిన తర్వాత ప్రత్యేకాంధ్రరాష్ట్రనిర్మాణావశ్యకత విషయమై శాసనసభలోనొకతీర్మానంచేశారు. అది గవర్నరు సమ్ముఖాన్నిజరిగింది. శ్రీ మద్రాసుగవర్నరుకూడా సుముఖంగానే వున్నాడు. అది ఫలితంలోకివచ్చేసరికి గొడ్డుగేది ఐపోయింది. దీనికాకారణం అరవల అడ్డుకో లంటున్నారు. నిజానికదికూడా ఆలోచించవలసిందే ప్రత్యేకాంధ్రరాష్ట్రమేర్పడితే ఇప్పుడు ఆంధ్రదేశాదాయంలోంచి తమిళదేశానికి ఖర్చుపెట్టే నాలుగో వంతు సున్నఐపోతుంది. పైగా చాలామంది అరవవాళ్ళ

కుద్యోగాలు లభింపవు. ఇలాంటిసన్నాలు ఎన్నో వున్నాయి. ఈ విషయంలో అప్పటి కాంగ్రెసుప్రధానమంత్రియైన రాజగోపాలాచారిగారు ఏదో కుమ్మక్కు చేశాడని ఆంధ్రుల్లో చాలా మందికి అనుమానం వుంది. రాజగోపాలాచారిగారని నిర్ధారణగా చెప్పలేముగాని మొత్తాని కెవరో తమిళనాయకులే అయివుంటారు. సందేహం లేదు.

ఆంధ్రరాష్ట్రమునకు తగిలే యీయిబ్బందులకు ఒక్క తమిళులమీదకే తోసెయ్యడంకూడా న్యాయంకాదు. మన తెలుగువారిలోకూడా చాలామంది పదవీవ్యామోహపాశబద్ధులై పదవులు ప్రాప్తించగానే ఆంధ్రరాష్ట్రప్రబోధాగ్ని మీద నీళ్ళు చల్లుతూవచ్చారు. ఏనోళ్ళతో కావాలని డబ్బా వాయించారో ఆనోళ్ళతోనే కొన్నిచోట్ల వ్యతిరేకులుగాను, కొన్నిచోట్ల మౌనులుగాను ఉంటూవచ్చారు. పట్టాభిమాత్రం ఆయన భావాలనిమార్చుకోలేదుగాని భీమాకంపెనీవగైరా సంస్థల ప్రచారంమీద బడిపోయి తగినసమయంలో దీనివంక చూడలేదు. ఇతడు కొంతకాలం ఆంధ్రరాష్ట్రసంఘానికి అధ్యక్షుడుగా వుండి మిగుల నేర్పుతో రాష్ట్రవ్యవహారాలు చక్కబెడుతూ వచ్చాడు.

ప్రథమాంధ్రమహాసభ గుంటూరుజిల్లాయందలి బాపట్లపురమున జరిగింది. ఆసభకు క్రీ. శే. బయ్యా నరసింహేశ్వర

శర్మగారు అధ్యక్షులుడుగావుండి బహుశ్రద్ధగా కార్యక్రమ నడిపి యేవో తీర్మానాలు చేసారు. అప్పటినుంచి యేటేట జరుగుతూవచ్చిన ఆంధ్రరాష్ట్రమంపలి వేర్వేరుసభలకు హాజరయ్యేవాడు పట్టాభి అతశెక్కడి కెళ్ళినా గోళ్ళుగిల్లుకుంటూ కూర్చోడు. ఏదో ఒకపనిచేస్తూనేవుంటాడు. అక్కడ ఆంధ్ర మహాసభలలో జరిగే కార్యక్రమంలో నాయకత్వం వహించి పనిచేస్తూ వచ్చాడు. దీనివలన పట్టాభికి ప్రత్యేకాంధ్రరాష్ట్రమంటె యెంత వాంఛవుందో చూడండి 1928 సత్సరములో ఏర్పడిన భాషాప్రయుక్త రాష్ట్రవిభజనసంఘాని కధ్యక్షుడు వుండి మనరాష్ట్రోద్యమానికి బలం చేకూర్చుతో వచ్చా

అయితేనేమి ముప్పదిసంవత్సరాలనుండి ప్రయత్న చేస్తూన్న ప్రత్యేకాంధ్రరాష్ట్రసమస్య చల్లబడిపోయింది. అటు ట్లోకే విజయనగరం కుమారరాజావారును ప్రస్తుతం సంయుక్త రాష్ట్రాల శాసనసభాసభ్యులును, వారణాసీనగరపరిపాలకులు ఆంధ్రాభిమానులు నైన సర్. విజయాగారు ఆంధ్రరాష్ట్ర సంఘాధ్యక్షుడై యీనాలుగేండ్లలోను ఆంధ్రదేశమంతా పర్యటనం చేసి ఆంధ్రులలో రాష్ట్రవాంఛను ఇబ్బడి చేయు నారు. త్వరితకాలంలోనే ప్రత్యేకరాష్ట్రసిద్ధి కలుగబోతుందన ఆశారేఖలు ఆమహాశయుని ప్రచారఫలితములుగా కనిపిస న్నాయి. ఇంతకీ ఆంధ్రుల అదృష్టం ఎలావుందో?

## ఉ ప సం హా ర ము.

పట్టాభిగారివద్ద లోగడ చెప్పబడిన ప్రజ్ఞలేగాక మఱొక్క విశేషగుణంకూడా ఆయనలో మూర్తీభవించి ఉంది. ఈ కాలంలో ఒక్క మహాలోభుల కేతక్క తక్కినవా రెవ్వరూ దాన్ని చేపట్టరు. అంతమాత్రంచేత పట్టాభిగారు లోభి యని శంకించడానికూ్కడా వీలులేదు. పట్టాభిగారి పొదుపరితనానికి లోభుల పొదుపరితనానికి హస్తిమశకాంతరం తేడావుంటుంది. లోభులు వాళ్ళు తినరు. ఒకళ్ళకి పెట్టరు. తినేవాళ్ళనిచూస్తే వాళ్ళకి తల తిరుగుతుంది. ఇతరులకు పెట్టేవాళ్ళని చూస్తే ఒడలు కంపర మెత్తుతుంది. పట్టాభిపొదుపు అలాటిది గాదు. దానిలో కూడా విజ్ఞానము ప్రతిభా ఉంది. అయితే యీకాలములో దూబరాఖర్చులు చేసేవారూ, బడాయికోరులూ, దివాలాపాచ్ఛాలూ దాన్ని విపరీతభావంతోను, యీసడింపుతోను, ఆయన్ను లోభి అనుకోవలసిందేగాని ప్రపంచజ్ఞానం సంసార లక్షణాలు కలవా డెవ్వడూ అనడు. అనలేడు. ఒకవేళ అన్నాడా వాడు శుద్ధమూర్ఖుడు.

పట్టాభి పొదుపరి అనకుండా వుండలేము. ఆపొదుపులోనూ గూడా యెంతచమత్కారమో, ఎంతసహనమో, ఎంత విజ్ఞాన మున్నదో యోచించండి. ఆయనకు నిష్ప్రయోజనమైనవస్తువేదీవుండదు. ఏవస్తువు నెన్నివిధాలుగా ఉపయోగించు

కోవచ్చునో ఆనేర్పు అతని కలవడింది. ఇతరులకది అలవడడం కష్టసాధ్యం ఆయన యేదేనా సభకు వెళ్ళి అచ్చటజరిగే వాద ప్రతివాదముల నాలకిస్తూ యందలి ముఖ్యవిషయాలను తన చేతులోవున్న వార్తాపత్రిక అంచులమీద రెంపువైపుల ఖాళీ స్థలంలో వ్రాస్తాడు. తాను హోటలునుంచి తెప్పించుకొన్న ఇడ్లీపొట్లలానికిచుట్టిన దారమును జాగ్రత్తగావిప్పి పేని కాకి తాలు కుట్టుకోవడాని కొకచోట జాగ్రత్త పెడతాడు. పొట్లం కట్టిన కాకితాన్ని జిడ్డు చేతులు తుడుచుకునేందుకు ఒకచోట నిక్షేపం చేయిస్తాడు. పొట్లం తానురాకును దొడ్డిలో తొట్టిలో నిల్వచేయించి వాటిని, జిడ్డు తుడిచిన కాగితాలను గుర్రానికి గుగ్గిళ్ళుడ కేసే పొయికింద మంటకుపయోగింప చేస్తుంటాడు. ఆయనకు వచ్చిన పోస్టుకవర్లను విడదీసి బజారుబిల్లులకుపయోగిస్తాడు.

అయితే పట్టాభి మొదటినుంచీ కష్టముల కలవాటు పడినవాడూ మితవ్యయంతో జీవయాత్రనుసాగించుటకలవాటు పడినవాడు అనడంచేత ఆఅభ్యాసమాతనికైశ్వర్యవంతుడైనా సహజస్వభావం కానడంచేత విడువలేదు. విడువ నవసరమూ లేదు. ఇదంతా యెందుకు? కోట్లాది అర్బుదాది రాబడి వచ్చే ప్రభుత్వంవారు యుద్ధపరిస్థితులవల్ల వస్తువులన్ని కరవై పోయిన తర్వాత సినీమాలద్వారా వార్తాపత్రికల్లోనూ పట్టాభిగారి మార్గాన్నే మరొకవిధంగా ప్రచారం సాగించడం లేదా?

ఆదినుంచి అంతంవరకు కాంగ్రెసు 'నో ఛేంజిఫార్టీ' లోనే గాన్న పట్టాభిగారు పలువిధంబులైన సంస్థలలో తలమూర్చి కూడా సమయం వచ్చినపుడు త్యాగం చూపించడం మాన వెనుక సత్యాగ్రహోద్యమం మహాత్ము డారంభింపగానే పట్టణంలో ముందంజ వేసిన త్యాగహస్సమరంలో దూకినవా ట్టాభి. 1942 ఆగస్టులో కాంగ్రెసు మహాసభ చేసిన తీర్మా అనుసరించి ప్రభుత్వంవారు గాంధీప్రభృతులను నిర్బం లో వుంచినట్లుగానే ఆంధ్రనాయకమణియైన పట్టాభిని కూ వుంచారు. దేశస్వాతంత్ర్యసమరయోధులకు కారాగార సము కష్టానుభవమూ యెప్పుడూ తప్పవుగదా?

పట్టాభిగారి మేధాసంపత్తి, సమయజ్ఞత, విషయవివేచనా పుర్యము, రచనాకౌశలము, వాక్పటిమ, విమర్శనానైపుణి ఖిలభారతమహానాయకునిగా చేసినవి అనుకోవాలి. ఆయన న్న విజ్ఞానానికి, వైదుష్యమునకు, ఉత్సాహానికి, నిర్మొగమా గానికి, ధైర్యానికి అతడు ఇంగ్లాండు అమెరికా మొదల యిన విదేశాలకు వెళ్ళి, హిందూదేశస్వాతంత్ర్యమును గూర్చి హిందూదేశ స్థితిగతులను గూర్చి యక్కడ ప్రచారం సాగించి యుంటే అంతర్జాతీయప్రఖ్యాత యశోవిశాలురైన మనదేశ నాయకులలో గొందరివలెనే ప్రఖ్యాతినొంది భారతదేశము యొక్క కీర్తిప్రతిష్ఠలను ఖండఖండాతరాల్లో చిరస్థాయిగా ఉండేట్లు చేయగలిగేవాడు. ఆయన కట్టి అభిలాష లేకపో యింది. అది భారతీయుల దురదృష్టమే అనాలి.

ఈవిధంబుగా నమోఘమైన దేశసేవజేసి దేశసేవకాగ్రిగణ్యుడని, ఆంధ్రనాయకుడని, మహామేధావి యనిపేరొందిన పట్టాభివంటి విజ్ఞానవంతునకు ఆంధ్రుడు కావడంచేత కాబోలు దేశీయమహాసభాధ్యక్షపీఠము అలంకరించే యోగ్యత లేకపోయింది. 1939 లోఅట్టిఅవకాశం వచ్చినప్పుడు పట్టాభిని పెద్దలంతానిలబెడితే దేశదౌర్భాగ్యంవల్ల కాంగ్రెసులో చీలికలువచ్చి వంగదేశీయుడైన సుభాసుబోసును ఎదురుగానిలబెట్టి [redacted] గెలిపించి గద్దెనెక్కించారు. పట్టాభి అప్పటికీ యిప్పటికీ నికార్సయిన దేశసేవకుడే కా..

అఖిలవిజ్ఞానసంపన్ను సమధికుండు
తెనుగువిజ్ఞానదీప్తికి దీటురాయి
తెనుగుతేజంబు నల్దెసల్ తేజరిల్ల
దివిటివేసిన పట్టాభిదివ్యమూర్తి.

సంపూర్ణము.

---

శ్రీశారదాముద్రణాలయము, భట్నవిల్లి యి. జి. 81.
పునర్ముద్రణము. ప్రతులు: 1000.